

అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

గురువారం 08 జూన్ 2023

బీభత్సం సృష్టించిన ఈదురు గాలులు

నవతెలంగాణ -వలిగొండరూరల్

మండలంలోని రెడ్లరేపాక గ్రామంలో బుధవారం ఈదురుగాలులతో కూడిన వర్షానికి చెట్లు, స్తంభాలు విరిగిపడ్డాయి. భారీగా వీచిన గాలులతో కొమ్ము గంగయ్య , కందుల నర్సింహ, గాడిపెల్లి కృష్ణ ఇండ్లపై కప్పు రేకులు గాలికి చెల్లాచెదురయ్యాయి .రావిడి మల్లారెడ్డి ఇల్లు పాక్షికంగా దెబ్బ తిన్నది. భారీ వృక్షం కూలి ఉదరి బిక్షపతికి చెందిన వరికోత మిషన్ ధ్వంసం అయ్యింది. ఈదురుగాలులకు విద్యుత్ స్తంభాలు సుమారుగా 40 నుండి 50 వరకు నేలకొరిగి గ్రామమంతా అంధకారంలో మునిగిపోయింది. నష్టపోయిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరారు

ఉష్ణోగ్రతలు

	గరిష్ఠ	కనిష్ఠ
నల్లగొండ	42.5	25.0
సూర్యాపేట	43.5	33.6
యాదాద్రిభువనగిరి	42.4	28.1



ఖరీఫ్‌లో అవసరమైన ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచాలి

- అటవీ భూములు సాగు చేస్తున్న గిరిజనులకు పట్టాలివ్వాలి
- జిల్లా కమిటీ సమావేశంలో జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ

ఖరీఫ్‌లో రైతాంగానికి అవసరమైన నాణ్యమైన ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచాలని, అటవీ భూములను సాగు చేస్తున్న గిరిజనులకు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పోడు పట్టాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సమావేశం బండ శ్రీశైలం అధ్యక్షతన నల్లగొండ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న దశాబ్ది ఉత్సవాల్లో చేసిన అభివృద్ధిని వివరిస్తున్నారు కాని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఏ మేరకు అమలు చేస్తారో చెప్పాలని కోరారు. రబీలో పండించిన వరి పంటను రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొన్నప్పటికీ కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే డబ్బులు విడుదల చేయాలన్నారు. ఐకేపీ కేంద్రాలలో తూకం వేసినప్పటికీ మిల్లర్లు కింటాకి రెండు నుండి పది కేజీల వరకు తూకం తీశారని, దీంతో రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. ఖరీఫ్‌లో పెట్టుబడికి అవసరమైన పంట రుణాలు ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. గత ఎన్నికల్లో ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీని ఏకకాలంలో రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ధరణిలో తలెత్తుతున్న భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. కౌలు రైతులకు పంట రుణాలను ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రైతుబంధును పంట రుణాల కింద బ్యాంకర్లు జమ చేసుకోవద్దని కోరారు. ఖరీఫ్‌లో కృష్ణ నది పరివాహక ప్రాంతంలోని ఆయకట్టు రైతాంగం సేద్యం చేయడానికి సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులో ఉన్న నీటిని అంచనా వేసి అందుకు అనుగుణంగా నీటి పంపిణీ చేసి సాగర్ అయకట్టు పరిధిలో ఉన్న నల్లగొండ, ఖమ్మం జిల్లాల రైతులకు నీటిని ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ గత కార్యకలాపాలను సమీక్షించి ఖరీఫ్ సీజన్‌లో రైతులకు అవసరమైన పంట రుణాలు అందించే విధంగా బ్యాంకర్లపై ఒత్తిడి పెంచడానికి రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలను చేయాలన్నారు. ఎరువులు విత్తనాలను ఎవరైనా బ్లాక్ చేస్తే వెంటనే అధికారుల దృష్టికి తెచ్చి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేయాలని పార్టీ శ్రేణులను కోరారు. ఉపాధి హామీ పథకంలో పనిచేసిన వ్యవసాయ కార్మికులకు వెంటనే బకాయి వేతనాలను ఇవ్వాలన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న సందర్భంలో పాఠశాలల ప్రారంభించే నాటికే విద్యార్థులకు పాఠ్యపుస్తకలతోపాటు నోట్ పుస్తకాలు కూడా ఇవ్వాలన్నారు. ప్రవేట్ విద్యాసంస్థల ఫీజులను అరికట్టాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డబ్బికార్ మల్లేశం, బండ శ్రీశైలం, పాలడుగు ప్రభావతి, సయ్యద్ హాశం, చిన్నపాక లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

భూ తగాదాలో గొడ్డండ్లతో నరుకున్న అన్నదమ్ముళ్లు

- నలుగురికి గాయాలు

నవతెలంగాణ - అడ్డగుడూర్



భూ తగాదాలో అన్నదమ్ముళ్లు, వారి పిల్లలు గొడ్డండ్లతో నరుకున్న ఘటనలో నలుగురికి తీవ్రగాయాలైన సంఘటన అడ్డగూడూరు మండలం మానాయికుంటలో బుధవారం జరిగింది. ఏఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం..మానాయికుంట గ్రామానికి చెందిన మార్త బుచ్చయ్యకు వీరయ్య ,సైదులు వీరిద్ద కుమారులు. వీరికి తల్లిదండ్రులు వారసత్వంగా వచ్చిన సర్వే నెంబరు 682 భూమి గ్రామ శివారులో ఉంది. భూమి పంపకాల విషయంలో ఇరువురి అన్నదమ్ముల మధ్య గొడవ జరుగుతోంది. మంగళవారం పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీ పెట్టుకొని బుధవారం భూమి కొలిచి హద్దులు రాళ్ల పాదుకొనే విధంగా మాట్లాడుకున్నారు. బుధవారం మార్త వీరయ్య భూమి సాగు చేయటానికి నాగలి కట్టి దున్నుతున్నాడు. అతని తమ్ముడైన సైదులు తన కొడుకుతో గోడ్డలు తీసుకుని వచ్చి ఆపే ప్రయత్నం చేశాడు. వీరయ్య, కొడుకు ,సైదులు అతని కొడుకు గొడవ పడుతూ గోడ్డలతో దాడి చేసుకున్నారు. పెద్దవాడైన వీరయ్య కుమారుడు ప్రభాస్‌కు తలకు గాయమైంది. చిన్నవాడైన సైదులుకు చేయి కట్ అయింది. అతని కొడుకు శేఖర్‌కి వెన్నుపూస పైన ,చెయ్యి మణికట్టుపైన విరిగింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. నలుగురిని చికిత్స నిమిత్తం భువనగిరి ఏరియాస్పత్రికి తరలించారు. ఇరువర్గాలపై కేసు నమోదైనట్టు ఎస్ఐ ఉదయ్‌కిరణ్ తెలిపారు.

త్రివేణి సంగమంతో నార్కట్‌పల్లి సస్య శ్యామలం

- శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

గోదావరి, కృష్ణ, మూసి, నదుల త్రివేణి సంగమంతో నార్కట్‌పల్లి మండలం సస్య శ్యామలం అవుతుందని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సాగునీటి దినోత్సవంలో భాగంగా నీటిపారుదలశాఖ నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా వచ్చే గోదావరి జలాలు, బ్రాహ్మణ వెల్లంల, ఉదయ సముద్రం ప్రాజెక్టు ద్వారా కృష్ణాజిల్లాలు, మూసి జలాలు ద్వారా మూడు నదుల త్రివేణి సంగమంతో సాగునీటి రంగంలో సస్యశ్యామలం అవుతుందని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలంగాణలో ప్రాజెక్టు ఏర్పాటు చేయాలంటే భగీరథ ప్రయత్నం చేయాల్సి వచ్చిందని, ఏండ్ల తరబడి ఇరిగేషన్, విద్యుత్ అధికారులతో కలిసి కసరత్తు చేస్తేనే ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో పూర్తికాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ నిధులు, నీళ్ల, నియామకాల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణ నాలుగు సంవత్సరాల కాలంలోనే ప్రపంచం అబ్బుర పడేవిధంగా కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కి దక్కిందన్నారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ఉమ్మడి రాష్ట్రంలో ప్రారంభించి నిర్లక్ష్యంగా వదిలేసిన లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నిధులు మంజూరు రచించి పూర్తిచేసి ట్రయల్ రన్ విజయవంతం చేశారని చెప్పారు. జిల్లా పరిషత్ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టును పూర్తి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కిందన్నారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు పూర్తి చేసినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో ఉన్న ధర్మారెడ్డి కాల్వ, పిల్లాయిపల్లి కాలువ పూర్తి చేసేందుకు సీఎం కేసీఆర్ చిత్తశుద్ధితో ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి, ఇరిగేషన్ ప్రధాన ఇంజనీర్ వీ.అజయ్ కుమార్, కార్య నిర్వాహక ఇంజనీర్ బీఎస్.సురేందర్‌రావు, ఎంపీపీలు జెడ్పిటిసిలు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్

నవతెలంగాణ -తుంగతుర్తి



కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నాం. జిల్లాలో ఉపాధ్యాయ ఖాళీలు ఉన్న మాట వాస్తవమేనని ఆ లోటు కనపడకుండా డిప్యూటేషన్ విధానంలో సిలబస్ పూర్తి చేస్తూ విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడుతున్నామని అన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా జిల్లాలోని పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేశామన్నారు.ప్రభుత్వ పాఠశాలలో బోధించే ఉపాధ్యాయులంతా అర్హత అనుభవం కలిగిన వారేనని విద్యార్థుల భవిష్యత్తుకు ఎలాంటి డోకా ఉండదన్నారు. పాఠశాల అకాడమిక్ క్యాలెండర్ అప్పుడే విడుదల చేయడం జరిగిందని అన్నారు. విద్యా సంవత్సరానికి సరిపడా పుస్తకాలు బట్టలు అప్పుడే అందుబాటులో ఉంచామని తెలిపారు. బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు.

అధికారంలో ఉన్నోళ్లు శంకుస్థాపన చేశారు

- అధికారంలోకి రావాలనుకున్నోళ్లు మొక్కలు నాటారు..!!
- సమైక్యాంధ్రలో జరిగిన మోసానికి ఎస్ఆర్ఎస్‌పి తార్కాణం
- ప్రాణహితతో కలిసి సజీవంగా గోదావరి ఉన్నందునే మెడిగడ్డ వద్ద కాళేశ్వరం ప్రాజెక్టు
- ముఖ్యమంత్రి కేసీఆర్ తోటే కాళేశ్వరం జలాలు అందుకున్న తుంగతుర్తి, సూర్యాపేట రైతాంగం
- కృతజ్ఞతతో కాళేశ్వరం జలానికి-లక్ష జన హారతి
- అంచనాలకు మించి హాజరైన జనసమూహం
- చివ్వేంల మండల కేంద్రంలోని 71 డీబీఎంవద్ద మంత్రి జగదీశ్ రెడ్డి కాళేశ్వరం జలాలకు ప్రత్యేక పూజలు



నవతెలంగాణ - చివ్వేంల

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు...అధికారంలోకి రావలనుకున్న అపోజిషన్ నేత మొక్కలు నాటారు.. అయినా సమైక్యాంధ్ర పాలనలో తుంగతుర్తి, సూర్యాపేట,కోదాడలోని కొద్దీ ప్రాంతం భూములు బీళ్లుగా మారాయి తప్ప చుక్క నీరు రాలేదని రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి సమైక్యాంధ్ర పాలకుల పై విరుచుకుపడ్డారు. శంకుస్థాపన రాళ్ల ఈ ప్రాంత రైతాంగాన్ని వెక్కిరించేలా మార్చగా నాటి ప్రతిపక్ష నాయకుడు నాటిన మొక్కలు కాస్త వృక్షాలుగా మారాయన్నారు. సమైక్యాంధ్రలో జరిగిన నీటి మోసానికి ఇంతకు మించిన ఉదాహరణ మరోటి ఉండదన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది వేడుకల్లో భాగంగా బుధవారం సూర్యాపేట జిల్లాలో కాళేశ్వరం జలానికి-లక్ష జనహారతి పేరుతో వినూత్న కార్యక్రమం నిర్వహించారు. చివ్వేంల మండల కేంద్రం 71 డీబీఎం వద్ద కాళేశ్వరం జలానికి హారతి పట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ క్రమంలోనే సమైక్యాంధ్ర పాలనలో జరుగుతున్న దోపిడీని కనిపెట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్ నీళ్ల,నిధులు, నియామకాల పేరుతో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి శ్రీకారం చుట్టారన్నారు. కేవలం 6,000 క్యూసెక్కుల నీటిని 350 కిలోమీటర్ల దూరం పారించడం అసాధ్యమని ఉద్యమ కాలంలో సూర్యాపేట,తుంగతుర్తి నియోజకవర్గలలో పర్యటించినప్పుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అన్న మాటలను మంత్రి కేసీఆర్ గుర్తు చేస్తూ ఈ ప్రాంతానికి నీరు అందాలి అంటే మెడిగడ్డ నే కరెక్ట్ అని తేల్చారని చెప్పారు.ఈ ప్రాంతానికి గోదావరి జలాలే శరణ్యం అని భావించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాణహితతో కలిసి గోదావరి సజీవంగా ఉంటుందని మెడిగడ్డ వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి అప్పట్లోనే అంకురార్పణ చుట్టారన్నారు.అధికారంలోకి వచ్చిందే తడవుగా మెడిగడ్డ వద్ద కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించిన ముఖ్యమంత్రి కేసీఆర్ మెడిగడ్డ నుండి మిడ్ మానేరు కు అటు నుండి లోయర్ మానేరుకు అక్కడి నుండి తుంగతుర్తి, సూర్యాపేట,కోదాడ ప్రాంతాలకు నీళ్లు పారించారని తెలిపారు. దానితో తుంగతుర్తి,సూర్యాపేట,కోదాడ ప్రాంతాల్లో భూములు సస్యశ్యామలం కావడమే కాకుండా యావత్ భారతదేశంలోనే వరి దిగుబడిలో సూర్యాపేట రికార్డు సృష్టించిందన్నారు.అందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కు కృతజ్ఞత చెప్పుకునేందుకు దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నీటిపారుదల దినోత్సవం రోజును ఈ ప్రాంత రైతాంగం కాళేశ్వరం జలానికి-లక్ష జన హారతి కార్యక్రమం నిర్వహిస్తామని ముందుకు రావడంతో అందరిని సమన్వయం పరిచి ఈ కార్యక్రమానికి రూపు నిచ్చినట్టు పేర్కొన్నారు. వాస్తవానికి లక్ష మందితో నిర్వహించాలి అనుకుంటే ఆ సంఖ్య లక్షా 16 వేలు దాటిందని అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయన్నారు. కాళేశ్వరం జలాలతో మొదట లబ్ధి పొందిన తుంగతుర్తి, సూర్యాపేట,కోదాడ రైతాంగాం స్వచ్ఛందంగా భాగస్వామ్యం అయినందునే ఈ కార్యక్రమం విజయ వంతమైందని సంతృప్తిని వ్యక్తం చేశారు. 7 మండలాల పరిధిలోని 126 గ్రామాలకు చెందిన రైతాంగం బోనాలు ఎత్తుకుని ,బతుకమ్మ లు పేర్చి సామూహికంగా వంటా వార్పులు నిర్వహించి పండుగ వాతావరణం మధ్యన జరుపుకున్న కాళేశ్వరం జలానికి లక్ష జనహారతి వర్తమానానికి శాశ్వతంగా గుర్తుండి పోతుందని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమం లో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్,మున్సిపల్ చైర్మన్ పెరుమాండ్ల అన్నపూర్ణమ్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, కలెక్టర్ వెంకట్రావు అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్,ఎస్ పి రాజేంద్రప్రసాద్ ఎంపీపీ ధరావత్ కుమారి బాబు నాయక్, జడ్పీటీసీ భూక్య సంజీవ్ నాయక్, వైస్ ఎంపీపీ జూలకంటి జీవన్ రెడ్డి, సర్పంచ్ జూలకంటి సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీ మిర్యాల పార్వతమ్మ గోవిందరెడ్డి, తహసీల్దార్ రంగారావు, ఎంపీడీఓ లక్ష్మి, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రభుత్వ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు..



నేటి నుండి ఫిష్ ఫుడ్ ఫెస్టివల్

నవతెలంగాణ- భువనగిరిరూరల్

నేటి నుంచి ప్రారంభమయ్యే ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ లో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలనికలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం తన కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఫిషరీస్ ఆఫీసర్ రాజారాం మాట్లాడుతూ తేదీ 8 , 9, 10 రోజుల్లో స్థానిక జూనియర్ కళాశాల ఆవరణలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్ని రకాల చాపల వంటకాలు అతి తక్కువ ధరలకు విక్రయిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి, జెడ్పిసిఈఓ సి హెచ్.కృష్ణారెడ్డి,ఏవో నాగేశ్వర చారి పాల్గున్నారు

అప్పుల బాధతాళలేక యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ అప్పుల బాధ తాళలేక యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం మండలం లోని మల్లారెడ్డిగూడెంలో జరిగింది. ఎస్ఐ రాఘవేంద్ర తెలిపిన వివరాల ప్రకారం.. మల్లారెడ్డి గూడెం గ్రామానికి చెందిన నర్రి సత్తయ్య కుమారుడు మహేష్(27)కు ఐదు నెలల కిందట మసీదు గూడెం గ్రామానికి చెందిన అఖిలతో వివాహం జరిగింది. సాఫ్ట్‌వేర్ జాబ్ చేస్తున్న మహేష్ భార్యతో కలిసి హైదరాబాదులోని ఎల్బీనగర్‌ని మధురానగర్ కాలనీలో తన తల్లిదండ్రులతో కలిసిఉంటున్నారు. రెండు రోజుల క్రితం సొంత ఇంటికి పోయి వస్తానని చెప్పి మల్లారెడ్డిగూడెంకు వెళ్లాడు. మహేష్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు మల్లారెడ్డి గూడెం కొచ్చి చూశారు. మహేష్ ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చారు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు ఎస్సై రాఘవేంద్ర కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



సింగిల్ విండో బంకులకు సరఫరా చేసే పెట్రో ధరలను సవరించాలి

- రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మెన్ రామకృష్ణారెడ్డి

నవతెలంగాణ-మోత్కూరు

సింగిల్ విండోల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకులకు సరఫరా చేసే పెట్రోల్, డీజిల్ ధరలను సవరించాలని రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి కోరారు. బుధవారం హైదరాబాద్ లో ఇండియన్ ఆయిల్ చీఫ్ జనరల్ మేనేజర్ కమల్ షీల్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనిల్ కుమార్ లను కలిసి వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగిల్ విండోల ఆధ్వర్యంలో రైతులకు తక్కువ ధరకు పెట్రోల్, డీజిల్ అందించాలన్న లక్ష్యంతో రూ.లక్షలు ఖర్చు చేసి పెట్రోల్ బంకులు ఏర్పాటు చేశారని, ఆ బంకులకు రిటైల్ బంకులకు సరఫరా చేసే రేట్ల కంటే అధిక రేట్లకు డీజిల్, పెట్రోల సరఫరాచేస్తుండటంతో బంకులు నష్టాల్లోకి వెళ్లి మూతపడ్డాయన్నారు. దీంతో రైతులకు తక్కువ ధరకు డీజిల్, పెట్రోల్ అందించాలన్న లక్ష్యం నెరవేరకపోగా సింగిల్ విండోలు ఆర్థికంగా నష్టాల్లోకి కూరుకుపోయాయని తెలిపారు. రైతులను దృష్టిలో పెట్టుకుని సింగిల్ విండోల బంకులకు రిటైల్ పంపులకు సరఫరా చేసినట్టుగానే ధరలను సవరించి సరఫరా చేయాలని కోరగా అధికారులతో చర్చించి ధరలను తగ్గించాలా లేక సింగిల్ విండో బంకులను కూడా రిటైల్ బంకులుగా మార్చడమా అన్నదానిపై త్వరలోనే నిర్ణయం తీసుకుని సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఆయన వెంటఅడ్డగూడూరు సింగిల్ విండో చైర్మెన్ పొన్నాల వెంకటేశ్వర్లు ఉన్నారు.



జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వేలో వికలాంగులను మినహాయిస్తే ఉద్యమం

- వికలాంగుల పెన్షన్ 10వేలకు పెంచాలి
- విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్స్ అమలు చేయాలి
- ఎన్‌పీఆర్‌డీ కేంద్ర కమిటీ సభ్యులు అర్.వెంకటేశ్

నవతెలంగాణ - భువనగిరి

జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వేలో వికలాంగులను మినహాయించాలనే నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని లేకుంటే దేశవ్యాప్త ఉద్యమం చేస్తామని ఎన్‌పీఆర్‌డీ కేంద్ర కమిటీ సభ్యులు అర్.వెంకటేష్, రాష్ట్ర కార్యదర్శి ఎం.అడివయ్య హెచ్చరించారు. బుధవారం స్థానిక దుంపల మల్లారెడ్డి స్మారక భవనంలో విద్యా వైజ్ఞానిక శిక్షణా తరగతులు జిల్లా అధ్యక్షులు సూరపంగ ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వేలో వికలాంగులను చేర్చకుడదని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఇది ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. సాంకేతిక పరమైన కారణాలు చూపించి సర్వేలో వికలాంగుల ప్రశ్నను తొలగించమని అధికారులు చెప్పారని తెలిపారు. ఐక్య రాజ్య సమితి హక్కుల ఒప్పందం స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుదన్నారు. 9ఏండ్లకాలంలో కేంద్ర ప్రభుత్వం ఆర్ సిఐ, ఆర్‌పిడబ్ల్యూడి, నేషనల్ ట్రస్ట్ వంటి సంస్థలకు చైర్మెన్ నియమించలేదన్నారు. యూనిక్ డిసేబులిటి ఐడి కార్డులపై కేంద్ర ప్రభుత్వం పర్యవేక్షణ లేదన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న 9 వికలాంగుల నేషనల్ ఇన్స్టిట్యూషన్స్ ను విలీనం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తుందని అన్నారు. కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగ నియామకాల్లో వికలాంగులకు రిజర్వేషన్స్ అమలు చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవులలో వికలాంగులకు రిజర్వేషన్స్ అమలు చేయడానికి ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేశారు.వికలాంగులపై వేధింపులు, లైంగికచారాలు, లైంగిక వేధింపులు పెరిగిపోతున్నాయని వాటిని అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు ప్రభుత్వ లెక్కల ప్రకారం 1,74,25, 905మందికి వైకల్య ధృవీకరణ పత్రాలు పొందితే, 6.80లక్షల మందికే యుడిఐడి కార్డులు పంపిణీ చేశారన్నారు. రాష్ట్రంలో వికలాంగుల జనాభా లెక్కలు సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం 10.48 లక్షలు,7 రకాల వైకల్యాలు ప్రకారం అని ప్రభుత్వం గతంలో ప్రకటించిందని ప్రస్తుతం 2016 ఆర్ పి డి చట్టం గుర్తించిన 21 రకాల ప్రకారం సుమారు 20 లక్షల మంది ఉంటారని అంచనా వేశారన్నారు. వీటన్నింటికీ బిన్నంగా ఈ మధ్య కాలంలో తెలంగాణ డిసి బెల్ట్ స్టడీస్ ఇండియా రిపోర్ట్ ప్రకారం 43.02 లక్షల మంది (ఒక్కటి కంటే ఎక్కువ వైకల్యాలు కలిగిన వారు) వికలాంగులు ఉన్నారని నివేదికలు అందించారన్నారు. రాష్ట్ర మొత్తం జనాభాలో వికలాంగుల జనాభా శాతం 12.02.దేశ సగటు కంటే తెలంగాణలో ఎక్కువ మంది వికలాంగులు ఉన్నారు. వికలాంగుల జనాభాకు అనుగుణంగా సంక్షేమ పథకాలలో వాటా 12.02 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా హక్కులు, సంక్షేమ పథకాలు, విద్యా ఉద్యోగాల్లో రిజర్వేష అమలు కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు స్వామి, లలిత, జిల్లా నాయకులు అంజన్ శ్రీ, జోకు స్వామి, కృష్ణ, రవి, రజిత, దశరథ్, బాలరాజు, నరసింహ, రవివర్మ, యాదయ్య, ప్రభాకర్, సంతోష్ కుమార్, కొమురయ్య పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పట్టణంలోని స్థానిక ముత్యాలమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన నీటిపారుదల శాఖ సమావేశంలో 18 మంది లబ్ధిదారులకు 26 లక్షల రూపాయల చెక్కులను బుధవారం స్థానిక ఎమ్మెల్యే సైదిరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం లాంటిదని, అర్హులైన వారందరికీ ఈ పథకం కింద ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.

బడిబాట

నవతెలంగాణ-నాగారం

మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు బాలగాని వెంకటనారాయణ గ్రామంలోని పిల్లల తల్లిదండ్రుల వద్దకు వెళ్లి పాఠశాలలో ఉన్న వసతుల గురించి బోధన పద్ధతుల గురించి తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.శంకర్, ఆర్. ప్రవీణ్, ఎస్ఎంసీ చైర్మెన్ ఈదుల రమేష్, గ్రామస్తులు ఎలమ కంటి సోమన్న తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
2
గురువారం 08 జూన్ 2023



సివిల్ సర్వీసెస్ కోచింగ్‌కు నోటిఫికేషన్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

విద్యా సంవత్సరం 2023-24కు సంబంధించి షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖకు చెందిన రాష్ట్ర స్టడీసర్కిల్‌లో సివిల్స్ ప్రిలిమినరీ, మెయిన్స్ (పదినెలల రెసిడెన్షియల్) కోచింగ్ కై నోటిఫికేషన్ స్టడీసర్కిల్ డైరెక్టర్ శ్రీధర్ విడుదల చేసినట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ అధికారిణి సల్మా భాను బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 6 నుండి జులై 2 వరకు www.tsstudycircle.co.in ద్వారా దరఖాస్తుల చేసుకోవాలని తెలిపారు. ప్రవేశ పరీక్షను జూలై 9వ తేదీన నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఉన్న రాష్ట్ర స్టడీ సర్కిల్‌లో ఈ సంవత్సరం కోచింగ్ కై 100 మందిని రాతపరీక్ష ద్వారా ఎంపిక చేస్తామని, ఎంపికైన అభ్యర్థులకు ఉచిత భోజనం, వసతితో కూడిన పది నెలల కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు.

బీమాతో కార్యకర్తల కుటుంబాలకు భరోసా

నవతెలంగాణ-నకిరేకల్



బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం పొందిన కార్యకర్తల కుటుంబాలకు అందించే బీమా సౌకర్యం వారి కుటుంబాలకు భరోసానిస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. బుధవారం ఇటీవల ప్రమాదాల బారినపడి మరణించిన మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఆలకుంట్ల వెంకన్నకి మంజూరైన రూ.2లక్షల బీమ చెక్కును కుటుంబీకులకు అందజేశారు. కార్యకర్తలు ప్రమాదవశాత్తు మృతి చెందితే వారి కుటుంబాలకు బాసటగా నిలవాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ ప్రమాద భీమా సౌకర్యం కల్పించారని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలోని ఎల్లమ్మ గుడి నిర్మాణానికి శంకుస్థాపన చేసి దేవాలయ నిర్మాణం కోసం ఆర్థిక సహకారం అందిస్తానని పేర్కొన్నారు. ఇటీవల మరణించిన మాగి ఎల్లమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ కార్యకర్తలు ఉన్నారు.

వర్గీకరణ సాధనకై చేపట్టే సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నల్లగొండ



ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత సాధనకై ఈనెల 11న యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో జరిగే ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఉమ్మడి నల్లగొండ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని ఎంఎస్పీ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి కందుకూరి సోమన్న మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద మహాసభ కరపత్రాన్ని విడుదత చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలిగొండ మండల కేంద్రంలో జరిగే ఉమ్మడి నల్లగొండ జిల్లా మహాసభకు ముఖ్య అతిథిగా ఏమ్మెస్పి, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని తెలిపారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అనేది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయమని, రాజ్యాంగ ఫలాలు ఎస్సీలలో ఉన్న అన్ని కులాలకు జనాభా ప్రాతిపదికన లభించాలని తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున వేలాది మంది తరలివచ్చి ఉమ్మడి నల్లగొండ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి బోడ సునీల్‌మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కోఆర్డినేటర్ ఇరిగి శ్రీశైలం మాదిగ, ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ నాయకులు బొజ్జ దేవయ్య మాదిగ, కత్తుల సన్నీ మాదిగ, మాసారం వెంకన్న, మల్లపాక రాంబాబు, తోరకొప్పుల రాజు, బొజ్జ నాగరాజు, బీపంగి అర్జున్, బీపంగి యాదయ్య, తొరకోప్పుల రాజు, వంగూరి మల్లేష్, కత్తుల శ్రీకాంత్, పెరిక రవి, హరిబాబు, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

వినయ్‌రెడ్డికి సన్మానం



నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని నాయినవాని కుంట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువనాయకులు వాసికర్ల వినయ్‌రెడ్డి గ్రామంలో నేను సైతం అంటూ ముందుకు వచ్చి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయిస్తున్నారు. దీంతో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమానికి, మంచి స్పందన లభిస్తోంది. గత రెండు రోజులు క్రితం దుర్గ అలయ నిర్మానానికి ప్రముఖ పారిశ్రామిక వేత్త, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాండు రంగారెడ్డి సహకారంతో దుర్గ ఆలయానికి భూమి పూజ, 50 వేలు విరాళం, అంతే గాక పేదలకు ఆర్థిక సాయం చేయించడంలో కృషి చేసినందుకుగాను బుధవారం గ్రామంలో సర్పంచ్ రమావత్ రమావత్ జానీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో యువత గ్రామస్థులు వినయ్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విక్రమ్‌రెడ్డి, చిమట శ్రీను, బైకాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దశబ్ది ఉత్సవాలు జయప్రదం చేయండి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 13న మిర్యాలగూడలో నిర్వహించనున్న తెలంగాణా దశాబ్ది వేడుకలు జయప్రదం చేయాలని డిడబ్ల్యూఓ కృష్ణ వేణి అన్నారు. బుధవారం మిర్యాలగూడ అర్బన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. శ్రీమన్నారాయణ ఫంక్షన్ హాల్లో నిర్వహించే వేడుకల్లో ఇటీవల టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న వారి చేతి వృత్తులు ప్రదర్శించనున్నట్లు పేర్కొన్నారు. బ్యూటిషియన్ కోర్సులు పూర్తి చేసిన మహిళలు, యువతులు, అంగన్వాడీలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీడీపీఓ మమత తదితరులు పాల్గొన్నారు.

తాత్కాలిక పోస్టులకు దరఖాస్తులు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2023-24 విద్యా సంవత్సరమునకుగాను వివిధ సబ్జెక్టులలో ఖాళీగా ఉన్న పోస్టులకు తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేయుటకు దరఖాస్తులు కోరుతున్నట్లు ఆర్‌సీఓ అరుణ కుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు వారి అర్హత సర్టిఫికెట్ల జిరాక్స్‌తో ఈనెల 10 వ తేదీ ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు, ఎస్ఎల్‌బీసీలోని జీవీ గూడెం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పేరును రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిన అనంతరం నల్లగొండ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కమిటీ ఆధ్వర్యంలో డెమో క్లాసులు నిర్వహించబడుతాయని డెమో ఆధారంగా ఎంపికను చేయనున్నట్లు పేర్కొన్నారు.

పోస్టుల వివరాలు...

జేఎల్ (జూనియర్ లెక్చరర్) తెలుగు 2, ఇంగ్లీష్ 2, మాథ్స్ 2, బాటని 1, ఫిజికల్ సైన్స్ 1, కెమిస్ట్రీ 1, పిజిటి ఇంగ్లీష్ 2, పిజిటి మ్యాథ్స్ 1, పిజిటి సోషల్ 5, టీజీటీ ఫిజికల్ సైన్స్ 2, టీజీటీ సోషల్ 3, లైబ్రరీయన్ 1, ఆర్ట్ / మ్యూజిక్ 1, డిగ్రీ లెక్చరర్ 1, మొత్తం 27 పోస్టుల కు దరఖాస్తులు కోరుతునట్లు తెలిపారు.

బీమా చెక్కు అందజేత

నవతెలంగాణ-మిర్యాలగూడ



త్రిపురారం మండలం నీలయగూడెం గ్రామానికి చెందిన డుడుకు రమణ మరణించగా పీఎం జేజే బివై క్రింద 333 చెల్లించినందుకుగాను ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా రెండు లక్షల బీమా చెక్కును బుధవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపదలో ఆపన్నహస్తం లాగా ఆ కుటుంబానికి చెందిన రమణ కూతురు లిఖితకు అందించారు. ఈ సందర్భంగా మేనేజర్ మురళి కృష్ణ మాట్లాడుతూ ఇన్సూరెన్స్ అనేది ప్రతి కుటుంబానికి చాలా ముఖ్యమని అది ఈ రోజులలో తప్పనిసరిగా తీసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ మేనేజర్ జీ.మురళీకృష్ణ, సీనియర్ ఏజెన్సీ మేనేజర్ వాస సంపత్, సేల్స్ సపోర్టర్ పైడి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

మూడవ రోజు వేలం



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నార్కట్‌పల్లి మండలం ఎల్లారెడ్డి గూడ గ్రామంలోని రాజీవ్ స్వగృహ శ్రీవల్లి టౌన్షిప్ 5 వ విడత వేలంలో భాగంగా ఓపెన్ ప్లాట్‌లు, పాక్షిక నిర్మాణ గృహలకు మూడవ రోజూ వేలం నిర్వహించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఉదయాదిత్య భవన్‌లో నిర్వహించిన భౌతిక వేలంలో 2 ఓపెన్ ప్లాట్‌లు, 5 పాక్షిక నిర్మాణ గృహాలు భౌతిక వేలం ద్వారా విక్రయించారు. ఈ రెండు ఓపెన్ ప్లాట్‌ల ద్వారా ప్రభుత్వానికి 18 లక్షల 36 వేల రూపాయలు, ఐదు పాక్షిక నిర్మాణ గృహాల వేలం ద్వారా ఒక కోటి ఒక లక్ష 85 వేల రూపాయలు, మొత్తం మూడవ రోజున నిర్వహించిన వేలంలో ఒక కోటి 20 లక్షల 21 వేల రూపాయల ఆదాయం ప్రభుత్వానికి సమకూరనున్నట్లు అధికారులు తెలిపారు. ఈనెల 10వ తేదీ వరకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉదయాదిత్య భవన్‌లో రాజీవ్ స్వగృహ శ్రీవల్లి టౌన్షిప్ ఓపెన్ ప్లాట్‌లకు, పాక్షిక నిర్మాణ గృహాలకు భౌతిక వేలం నిర్వహిస్తారు. ఔత్సాహికులు అధిక సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలోరాజీవ్ స్వగృహ ప్రాజెక్టు కోఆర్డినేటర్ సయ్యద్ షఫియోద్దీన్, గిరిజన సంక్షేమశాఖ అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



చెర్వుగట్టు ప్రాథమిక పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు తెలంగాణ గురుకుల సెట్‌లో ర్యాంక్ సాధించినందుకుగాను బుధవారం గ్రామ సర్పంచ్ మల్గా బాలకృష్ణ వారిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత చదువులు చదవాలని, తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు. పాఠశాల అభివృద్ధి ఎల్లవేల అందుబాటులో ఉంటానని విద్యా వాలంటీర్లకు కావలసిన వేతనం రూ.30,000 రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సర్పంచ్ మల్గ బాలకృష్ణను, స్కూల్ ప్రధానోపాధ్యాయులు రామకృష్ణను సన్మానించారు.

భవితకు బాసటగా 'శ్రీ వేదాంత'

- **ర్యాంకుల సాధనే లక్ష్యంగా బోధన**
- **ఫలితాలలో ప్రతిభ చాటిన విద్యార్థులు**

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాసటగా నిలుస్తూ.. ఐఐటీ, మెడిసిన్, సీఏలలో ర్యాంకుల పంటకు కేరాఫ్‌గా శ్రీ వేదాంత నిలుస్తోంది. నల్లగొండ పట్టణంలో ఎన్నో జూనియర్ కళాశాలలు ఉన్నప్పటికీ రామగిరిలో ఉన్న శ్రీ వేదాంత జూనియర్ కళాశాల ది ప్రత్యేకమైన శైలి. జేఈఈ మెయిన్స్, నీట్, ఎంసెట్ ర్యాంకుల సాధనే లక్ష్యంగా ఏర్పడిన ఏకైక విద్యాసంస్థ శ్రీ వేదాంత. ప్రారంభించిన విద్య ప్రయాణంలో ఆదిలోనే జూనియర్, సీనియర్ ఇంటర్‌లో విద్యార్థులకు ర్యాంకుల పంటను అందించింది. పరిమిత విద్యార్థులు, తక్కువ ఫీజులతో పేదలకు చేరువగా కార్పొరేట్ విద్య, అత్యుత్తమ ప్రతిభగల ఆధ్యాపకులతో నాణ్యతతో కూడిన విద్య అందిస్తున్నారు.

కళాశాల ప్రత్యేకతలు...

శ్రీ వేదాంత జూనియర్ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ గ్రూపులు ఉన్నాయి. ఎంపీసీలో జేఈఈ మెయిన్స్, ఎంసెట్.. బైపీసీలో నీట్, ఎంసెట్.. సీఈసీలో సీఏ- సీపీటీ ప్రతి గ్రూప్‌లో 25 బ్యాచ్‌లకు చొప్పున ప్రత్యేక శిక్షణ. పరిమిత సంఖ్యలో విద్యార్థులకు ఉత్తమమైన బోధన. విద్యార్థులకు అనుగుణంగా తరగతి గదులు.. పరిమిత సంఖ్యలో సీట్లు. విశాలమైన కెమిస్ట్రీ, ఫిజిక్స్, బాటని, జువాలజీ ప్రయోగశాలలు. విద్యార్థులకు అందుబాటులో కావలసిన పుస్తకాలు. ప్రతిభగల ఆధ్యాపకులచే ఐఐటి, మెడిసిన్, సీఏ లక్ష్యంగా బోధన. ప్రతి విద్యార్థిపై ప్రత్యేకమైన శ్రద్ధతో శిక్షణా తరగతులు. నాణ్యత ప్రమాణాలు.. క్రమశిక్షణతో కూడిన బోధన.

అత్యున్నత ఫలితాలలో ఆదర్శంగా...

ఇంటర్మీడియట్ వార్షిక ఫలితాలలో అత్యధిక ఉత్తీర్ణత శాతం ఫలితాలు సాధించిన కళాశాలగా శ్రీ వేదాంతకు జిల్లాలో ప్రత్యేక గుర్తింపు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీలో వీ. శ్రావ్య 462 మార్కులు,









బైపీసీలో జీ. మనిషా 421 మార్కులు సాధించి ప్రతిభ చాటగా.. సీనియర్ ఇంటర్మీడియట్ ఎంపీసీలో కే.గణేష్ 973 మార్కులు, బైపీసీలో ఎం.శ్వేత 946 మార్కులు పొంది రాష్ట్రస్థాయి ర్యాంకులను సాధించారు. ఇవే కాకుండా ఐఐటీ, మెడిసిన్, సీఏ - సీపీటీ, ఎంసెట్‌లలో ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్న విద్యాసంస్థగా శ్రీ వేదాంత జూనియర్ కళాశాలకు ప్రత్యేకమైన గుర్తింపు ఉంది.

కేసీఆర్ అంటే ధైర్యం..

ఆ ధైర్యాన్ని దేశం కోరుకుంటుంది

- **కలలో కూడా అనుకోని స్వప్నం నిజమైంది**
- **కాళేశ్వరంతో విప్లవాత్మకమైన మార్పు**
- **ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి**

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలంతా సంతోషంగా, ధైర్యంగా ఉన్నారని.. ఆ ధైర్యాన్ని నేడు దేశమంతా కోరుకుంటుందని నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. రాష్ట్రం ఏర్పాటు తర్వాత ప్రాజెక్టుల నిర్మాణం, మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పూడికతో సాగు నీటి రంగంలో కలలో కూడా అనుకోని స్వప్నం సహకారమైందని, ప్రగతి సాధించామని పేర్కొన్నారు. బుధవారం ఎస్ఆర్ఎస్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సాగునీటి దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. గతంలో నెర్రలు వారిన భూములు కరువు కాటకాలతో సాగు, త్రాగు నీరు లేక పశువులను కూడా పెంచలేకపోయినా సందర్భాలు ఉన్నాయని, కేవలం వర్షాలపై ఆధారపడి కుంటలు, వాగులు, చెరువులు నిండినా వేసవి రాగానే ఎండిపోయేవన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనావృష్టి ఒక కారణమైతే.. ఉన్న నిధులు వారే తరలించకపోయేవారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక కేసీఆర్ ప్రభుత్వంలో కుంటలు, చెరువులు, కాలువలను నిండు జలకళలా ఉన్నాయని తెలిపారు. కాకతీయుల రాజుల కాలంలో లాగా మిషన్ కాకతీయ పథకం ద్వారా 46 వేల చెరువులను పూడిక తీసి నీటిని నింపామన్నారు. ఇది మన రాష్ట్ర ముఖ్యమంత్రి అపర భగీరథుడు కేసీఆర్ సంకల్పించినందు వల్లనే ఆశయం నెరవేరిందని చెప్పారు. రాష్ట్రంలో తెలంగాణ వచ్చాక కాళేశ్వరం ప్రాజెక్టు అనేది ఒక విప్లవాత్మక మైందని రివర్స్ పంపిగ్ ద్వారా ఎవరు ఊహించని విధంగా సీఎం కేసీఆర్ చేసి చూపించారని తెలిపారు. బ్రాహ్మణ వెల్లంల రిజర్వాయర్ ద్వారా ఒక లక్ష ఎకరాల పంట భూమి సాగులోకి వస్తుందని ఆయన అన్నారు. అందువల్లనే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ను భారత దేశ ప్రజలంతా నాయకత్వం వహించాలని కోరుకుంటున్నారని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముందుగా సాగునీటి శాఖకు సంబంధించిన పుస్తకాలను స్థానిక శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మెన్ పంకజ్‌యాదవ్, ఎంపీపీలు విజయలక్ష్మి, కరీం పాషా, టీఎన్జీవో యూనియన్ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, నీటిపారుదల ఆయకట్టు శాఖ అభివృద్ధి శాఖ ఇంజనీర్లు జీజేవీ. సత్యనారాయణ, జీఎన్. వెంకటేష్, ఆనందరావు, గోపాల్ రెడ్డి, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.



సప్లిమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి

- **అదనపు కలెక్టర్ భాస్కరరావు**

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఈ నెల 12 నుంచి 17 వరకు జరుగనున్న ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం రెగ్యులర్, ఒకేషనల్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహణపై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 36 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు, మొత్తం 14,409 విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు, ఇందులో మొదటి సంవత్సరం 8,321 మంది విద్యార్థులు, రెండవ సంవత్సరం 4,362 మంది విద్యార్థులు, ఒకేషనల్ మొదటి సంవత్సరం 1,025, రెండవ సంవత్సరం 701 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలు మొదటి సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, రెండవ సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్నం 2.30 గంటల నుండి 5.30 గంటల వరకు నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి దస్రునాయక్, ఎగ్జామినేషన్ కమిటీ సభ్యులు భానునాయక్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-నల్లగొండ



సంఘటిత, అసంఘటిత రంగాల్లో ఎగుమతి దిగుమతి పనులు నిర్వహిస్తున్న హమాలీలకు ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తిప్పర్తి మండల కేంద్రంలో నర్ర రాఘవరెడ్డి భవన్‌లో ఎగుమతి, దిగుమతి హమాలీ వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ హమాలి లందరికీ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అందించాలన్నారు. ఇండియన్ లేబర్ ఆర్గనైజేషన్ ఐఎల్‌ఓ తీర్మానం ప్రకారం 50 కిలోల మించిన బరులను నిషేధించాలన్నారు. భవన నిర్మాణ కార్మికుల మాదిరిగా ,కార్మికుల వెల్ఫేర్ బోర్డు విధంగానే హమాలీలను కూడా వెల్ఫేర్ బోర్డులో నమోదు చేసుకొని వారికి సంబంధించిన బెనిఫిట్స్, అందరికీ ఇండ్లు స్థలాలు కేటాయించి డబుల్ బెడ్రూం ఇల్లు కల్పించాలన్నారు. హమాలీల కోసం టాయిలెట్స్, విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ హమాలీ యూనియన్ అధ్యక్షులు నరాల పెద్ద వెంకన్న, చిన్న వెంకన్న, సైదులు, మధు, నవీన్, శేఖర్, వెంకన్న, వీరయ్య, రాజీవ్, సురేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రక్షణ కల్పిస్తూ.. న్యాయం చేయాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తన భూమిలోకి అక్రమంగా ప్రవేశించి కూలి అయిన సత్తిరెడ్డిని గొడ్డలితో చంపబోయిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని తనకు, తన వద్ద పనిచేసే కూలికి, తన కుటుంబానికి రక్షణ కల్పించి న్యాయం చేయాలని కోరుతూ నకిరేకల్‌కు చెందిన చామల లింగారెడ్డి జిల్లా ఎస్పీని కోరారు. పై విషయంపై రక్షణ కల్పిస్తూ తమకు న్యాయం చేయాలని గత నెల 29వ తేదీన జిల్లా ఎస్పీకి వినతి పత్రం అందజేసిన లింగారెడ్డి బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నకిరేకల్ మండలం గోరెంకలపల్లి గ్రామ శివారు సర్వేనెంబర్ 165 లో 3.35 ఎకరాల వ్యవసాయ భూమి ఉందని గత పది సంవత్సరాల నుండి కబ్జాలో ఉంటూ సాగు చేసుకుంటున్నామని పేర్కొన్నారు. పక్క రైతు అయినా మోదుగుగూడెం గ్రామస్తులు పేర్ల కృష్ణకాంత్, పేర్ల సతీష్, పేర్ల వెంకటయ్యలు గత ఐదు సంవత్సరాలు నుండి భూమి విషయంలో తగాదాపడుతున్నారని తెలిపారు. తనకు సంబంధించిన వ్యవసాయ భూమిని కబ్జా చేసి భూమి మీదకు రాకుండా ఇబ్బంది పెడుతున్నట్లు పేర్కొన్నాడు. విషయంపై కోర్టును ఆశ్రయించగా కోర్టు పోలీస్ ప్రొటెక్షన్ ఇచ్చిందని తెలిపారు. నకిరేకల్ సిఐ పంపిన ఇద్దరు కానిస్టేబుల్‌ల ఆధ్వర్యంలో భూమి దున్నామని అయితే 13వ తేదీన నాటిన కడీలను విరగ్గొట్టారని తెలిపారు. నకిరేకల్ పిఎస్ లో ఫిర్యాదు చేస్తే వారిపై కేసులు పెట్టారని తెలిపారు. గత నెల 18వ తేదీన వ్యవసాయ భూమిలో పని చేస్తున్న ఏనుగు సత్తిరెడ్డి, యేల్లంల మహేందర్ రెడ్డి, వజ్జ నాగరాజు, మామిడి నాగరాజు లు పనిచేస్తూ ఉండగా వారితో గొడవపడ్డారని, గొడ్డలితో చంపుతా అంటూ బెదిరించారని ఆవేదన చెందారు. సంఘటన స్థలానికి తాను వెళ్లగానే పేర్ల కృష్ణ కాంత్ తన చేతిలోని గొడ్డలితో ఏనుగు సత్తిరెడ్డి రెండు కాళ్లపై కొట్టగా కుడి కాలుకు గాయమై కుట్లు కూడా పడ్డాయని తెలిపారు. ఇలాంటి సంఘటనలతో తన వ్యవసాయ భూమిలోకి కూలీలు ఎవరూ రావడం లేదని ఆవేదన చెందారు. విషయంపై ఈనెల 1, 5వ తేదీలలో నకిరేకల్ సిఐ, ఎస్ఐ లకు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందించడం లేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా పేర్ల కృష్ణ కాంత్, పేర్ల సతీష్, పేర్ల వెంకటయ్య పై చట్టరీత్యా చర్యలు తీసుకొని తమకు రక్షణ కల్పించాలని, న్యాయం చేయాలని కోరారు.

సాగు, తాగు నీరుకు అధిక ప్రాధాన్యత

నియోజకవర్గంలో లక్ష 80 వేల ఎకరాలకు సాగు

ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండ

ప్రభుత్వం తాగునీరుకు అధిక ప్రాధాన్యత నిస్తుందని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం పట్టణంలో సాయిరమ్య పంక్షన్ హాల్‌లో జరిగిన తెలంగాణ దశాబ్ది వేడుకల్లో భాగంగా సాగు నీటి దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో లక్ష 80 వేల ఎకరాలకు సాగు తీరు అందించనున్నట్లు తెలిపారు. డిండి ఎత్తిపోతల పథకానికి నిధులు మంజూరు చేసిన ఘనత



ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అని తెలిపారు. సింగారాజుపల్లి, గొట్టిముక్కుల రిజర్వాయర్ల పనులు 90శాతం పూర్తి అయినట్టు చెప్పారు. ఐదు లిఫ్టులకు రూ.585కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని గుర్తు చేశారు. నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడం లక్ష్యం అన్నారు. నాగార్జునసాగర్ నిర్మాణంలో ముంపునకు గురై పునరావసలుగా ఉన్న గ్రామాలు,తాండల ప్రజలు ఎక్కడ వ్యవసాయం చేసుకుంటూ ఉంటున్నారు ఆయన తెలిపారు. 5లిఫ్టులతో 32వేల ఎకరాలకు సాగునీరు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఆర్డిఓ గోపిరాం అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఎంపీపీలు మాధవరం సునీతజనార్దన్‌రావు, వంగల ప్రతాప్‌రెడ్డి, జడ్పీటీసీలు మారుపాకుల అరుణసురేష్‌గౌడ్, కేతవత్ బాలునాయక్, పిఎసిఎస్ చైర్మన్లు వెలుగురి వల్లపు రెడ్డి,ముక్కమల్ల బాలయ్య, రైతు బంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, వైస్ ఎంపీపీలు ఆరెకంటి ముత్యాలమ్మ రాములు, అర్వపల్లి సరితా నర్సింహ, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కుంభం శ్రీనివాస్ గౌడ్, నేనావత్ శ్రీను, మాస భాస్కర్, నీటి పారుదలశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ప్రభుత్వ హయాంలోనే సాగునీటి రంగం నవశకం

ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ : తెలంగాణ ప్రభుత్వ హయాంలోనే సాగునీటి రంగం అభివృద్ధితో నవశకంగా మారిందని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం సాగునీటి దినోత్సవం మిర్యాలగూడ ఆర్డీవో బీ.చెన్నయ్య అధ్యక్షతన మిర్యాలగూడ పట్టణంలోని శ్రీమన్నారాయణ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఎమ్మెల్యే భాస్కర్‌రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సాగు, త్రాగునీటిపై ప్రత్యేక శ్రద్ధ వహించి అహర్నిశలు కృషితో దిగువన ఉన్న గోదావరి జలాలను ఎగువకు ఎత్తిపోతల పథకాల ద్వారా తరలించి ఆపర భగీ రథుడు అయ్యారన్నారు. గోదావరి నది జలాలను ఎగువ ప్రాంతాలకు తరలించేందుకుగాను వేలాది కోట్ల వ్యయంతో రూపొందించిన కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలో మిర్యాలగూడ నియోజకవర్గంలో సంక్షేమ అభివృద్ధి పనులపై ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలోఆగ్రోస్ కార్పొరేషన్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మిర్యాలగూడ నీటి పారుదల శాఖ ఈఈ లక్ష్మణ్ నాయక్, డిఈ ఆర్ .జనార్ధన్, ఎన్ఎస్పి డిఈ బుచ్చిబాబు, ఏఈ సాయిరెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు మోసిన్ ఆలి, డీసీఎంఎస్ జిల్లా వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, ఎంపీపీలు నూకల సరళ హనుమంతరెడ్డి, బాలునాయక్, నందిని రవితేజ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిట్టిబాబునాయక్, జడ్పిటిసి సభ్యురాలు లలితాహతిరామ్, ఎంపీడీవోలు గార్లపాటి జ్యోతిలక్ష్మి, జానయ్య,



అజ్మీర దేవిక, రైతు సంఘం జిల్లా నాయకులు నామిరెడ్డి యాదగిరిరెడ్డి, ఆర్పిఎస్ మండల అధ్యక్షులు ఏడుకొండలు, మాజీ ఎంపీపీ పేలపోలు తిరుపతమ్మ, అన భీమోజు నాగార్జునచారి తదితరులు పాల్గొన్నారు.

చండూర్ : తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా చండూర్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సాగు నీటి దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 2014కి ముందు తెలంగాణ ప్రభుత్వం ఏర్పడక ముందు మునుగోడు నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదు, అలాగే కరెంట్ కోతలు ఉండేవి, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత కరెంట్ కోతలు అనేవి లేవు. రైతులకు ఉచిత కరెంట్ ఇస్తున్నామన్నారు. అలాగే కాకతీయుల కాలంలో నిర్మాణం చేపట్టిన చెరువులను మిషన్ కాకతీయ ద్వారా ఎన్నో చెరువులను పునరుద్ధరణ చేసుకున్నాం. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి దేశానికి తలమానికం



నవతెలంగాణ-సూర్యాపేట

ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో జరుగుతున్న రాష్ట్ర అభివృద్ధి దేశానికే తలమానికంగా నిలుస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.బుధవారం స్థానిక 21 వార్డులో రూ.25 లక్షలతో నిర్మిస్తున్న ఆరెకటిక భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మాట్లాడారు.అన్నివర్గాల ప్రజల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తుందని తెలిపారు. గత పాలకుల పాలనలో కులవృత్తులు నిరాదరణకు గురయ్యాయని ప్రస్తుతం సీఎం కేసీఆర్ కులవృత్తులను, వృత్తిదారులకు ప్రోత్సహిస్తు రూ. లక్ష రుణాలు అందజేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, నాయకులు రహీం (పిల్లు),ఆరెకటిక సంఘ నాయకులు పండరినాథ్, కామేకర్ శంకర్లాల్, నాగయ్య, పజన్లాల్, రవిందర్, ఈశ్వరీ, బాలాజీ, మహేష్, గణేష్, రాజేష్, నరేష్, సాయికుమార్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

- కలెక్టర్ ఎస్. వెంకట్రావు

నవతెలంగాణ- సూర్యాపేటకలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా (బీసీ, ఎంబీసీ) వెనుకబడిన తరగతుల కులములకు చెందిన వారి కులవృత్తి దారులకు రూ.1.00 (లక్ష రూపాయలు) నూరు శాతం పూర్తి సబ్సిడీ తో ఆర్థిక సహాయం కోసం ఆన్ లైన్ http://tsobmmsbc.cgg.gov.in ద్వారా ఈనెల 6 నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయని కలెక్టర్ ఎస్. వెంకట్రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన వారు ఈ నెల 20 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.ఆసక్తి గల వెనుకబడిన తరగతుల కులములకు చెందిన వారి కులవృత్తి దారులు రూ.1.00 (లక్ష రూపాయలు) 100 శాతం పూర్తి సబ్సిడీ తో ఆర్థిక సహాయం కోసం కావలసిన సంబంధిత ధృవీకరణ పత్రలు (కుల ధృవీకరణ, ఆధాయ ధృవీకరణ, ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, బ్యాంక్ ఖాతా వివరములు, రేషన్ కార్డ్ మరియు పాస్ ఫోటో) ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర సమాచారం కోసం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయం, కలెక్టరేట్ సూర్యాపేట కార్యాలయంలో సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.

సాగునీటి రంగంలో గణనీయమైన అభివృద్ధి

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



నవతెలంగాణ-హుజూర్‌నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సాగునీటి రంగంలో గణనీయమైన అభివృద్ధి సాధించిందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ముత్యాలమ్మ గుడి వద్ద నిర్వహించిన నీటిపారుదలశాఖ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గతంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నాలుగు లక్షల టన్నుల ఉత్పత్తి అవుతుండగా నేడు 40 లక్షల టన్నులకు ధాన్యం పెరిగిందన్నారు. అదేవిధంగా హుజూర్‌నగర్ నియోజకవర్గంలో కోట్లాది రూపాయల నిధులను వెచ్చించి సాగినీటి రంగంలో అభివృద్ధి చేశామని చెప్పారు. చెక్ డ్యాములు, కాలువలు, లిఫ్టులు నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. దేశ చరిత్రలోనే సాగునీటి రంగానికి అత్యధిక నిధులు వెచ్చించిన ఘనత బీఆకెస్‌కే దక్కిందన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ గెల్లి అర్చన రవి, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సీఐటీయూలో చేరికలు



నవతెలంగాణ-మఠంపల్లి

భవన నిర్మాణ రంగంలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులు బుధవారం సీఐటీయూలో చేరారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలక సోమయ్యగౌడ్ మాట్లాడుతూ కార్మిక వర్గం చేసిన పోరాటాల ఫలితంగానే సంక్షేమబోర్డు ఏర్పడిందన్నారు. సంక్షేమ బోర్డులో కార్మికులను చేర్పించటం సంక్షేమ ఫలితాలను కార్మిక వర్గానికి చెందే విధంగా భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకత్వం పనిచేస్తుందన్నారు. గతంలో ప్రభుత్వం భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న వారికి మోటార్ సైకిల్ ఇస్తామని చెప్పారని, అందుకోసం పోరాటం చేస్తున్నామన్నారు. 40 మంది కార్మికులు సీఐటీయూలో చేరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమం సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు, మఠంపల్లి మండల కన్వీనర్ సయ్యద్ రనిమియా, భవన నిర్మాణ కార్మికుల సంఘం మండల కార్యదర్శి బాలశౌర్‌రెడ్డి, నాయకులు షేక్.నాగులుమీర, ప్రసాద్, షేక్.నాగుల్ మీరా, ఖాసిం జాన్, లతీఫ్, యాకూబ్, ఏసోబు, చక్ర వర్తి, నయీమ్ షేక్.గులాం మేస్త్రి, గోపి, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక చికిత్స శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-పెన్‌పహాడ్

ప్రాథమిక చికిత్స శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ హర్షవర్ధన్ అన్నారు. మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో కమ్యూనిటీ హెల్త్ ప్రొవైడర్ మడిపడిగ ప్రియాంక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రాథమిక చికిత్స కేంద్రాన్ని మండల వైద్యాధికారి స్రవంతితో కలిసి బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ఎండ తాకిడి తట్టుకునేందుకు ఓఆర్ఎస్ ద్రావణాన్ని తాగాలని సూచించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉపకేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు రేణుక, మాధవి, ఆశాలు రాణి, నాగమణి, లలిత, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రైతూ అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం సాగు ప్రారంభించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రతి రైతు ఒక అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం సాగు చేపట్టాలని వ్యవసాయ సామాజిక కార్యకర్త మొలుగూరి గోపయ్య అన్నారు. బుధవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గత 60 ఏళ్లుగా మనం చేస్తున్నటువంటి వ్యవసాయం పూర్తిగా రసాయనలతో కూడుకున్నదని, విచక్షణ రహితంగా రసాయన ఎరువులను పురుగుమందులు, ఉపయోగించడం వలన వాతావరణం కాలుష్యం కావడంతో పాటు భూసారం కూడా దెబ్బతింటుందన్నారు. భవిష్యత్తు తరాల వారు ఆరోగ్యంగా ఉండాలంటే, మన నేల ఆరోగ్యంగా ఉండాలంటే వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి ప్రతి రైతు తమ కుటుంబ అవసరాల కోసం ప్రకృతి వ్యవసాయం ప్రారంభించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్షేత్రస్థాయిలో ప్రకృతి వ్యవసాయంపై ఒక ప్రత్యేకమైన ప్రాజెక్టు అమలు చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో ఒక ఏడాదికి 150 కోట్ల రూపాయలు బడ్జెట్ సరిపోతుందని, క్షేత్రస్థాయిలో రైతులను చైతన్యం చేయాలని కోరారు.

చేపలు ఆరోగ్యకరమైన ఆహారం



నవతెలంగాణ -నేరేడుచర్ల

దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న మత్స్య శాఖ అభివృద్ధి పథకాల గురించి బుధవారం మున్సిపాలిటీ పరిధిలో మత్స్యశాఖ సభ్యులతో చర్చించారు. చేపలు ఆరోగ్యకరమైన ఆహారమని మాంసకృతుల నుండి దూరమై మనకు సంపూర్ణమైన ఆరోగ్యం కోసం చేపలు విరివిగా తినాలని సూర్యాపేట జిల్లా ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి పేరబోయిన వీరయ్య అన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈనెల 8,9,10 తేదిలలో నిర్వహించే "ఫిష్ ఫుడ్ ఫెస్టివల్" కు సంబంధించిన పోస్టర్లను కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగనబోయిన రామకృష్ణ , తెలంగాణ ముదిరాజ్ మహాసభ నేరేడుచర్ల మండల అధ్యక్షుడు తిక్కల శ్రీకాంత్ మరియు తెలంగాణ ముదిరాజ్ మహాసభ యూత్ ప్రధాన కార్యదర్శి పంగా బుచ్చి బాబు , తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాయకులు పంగా శీను , లింగాల ఉప్పలయ్య పర్వత వెంకటేశ్వర్లు చంద్రయ్య పోలుబోయిన సాంబయ్య పోలుబోయిన గోపి లింగాల శ్రవణ్ లింగాల సాయి పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ -చివ్వేంల

మండలంలోని ఐలాపురం గ్రామ పంచాయతీ గుర్రంతండా వాస్తవ్యులు దారోజు సందీప్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. బుధవారం సందీప్ దశదిన కర్మకు బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుర్రం సత్యనారాయణ రెడ్డి హాజరై వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సహాయం అందజేశారు .ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ బోడపట్ల సునీత శ్రీను,వార్డు మెంబర్ నాగరాజు,వెంకటయ్య, ఉప్పల్ రెడ్డి,సిద్దు, సందీప్, అనిల్, వేణు,పవన్, మహేష్,చందు, ఉమేష్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పదోన్నతులకు మోక్షం ఎన్నడో?

- ఉపాధ్యాయ ఖాళీలతో కుంటుపడుతున్న విద్యావ్యవస్థ
- ఉపాధ్యాయ నియమకాలు లేనట్లే
- డిప్యూటేషన్లతో సర్దుబాటా! విద్యా వాలంటీర్ల నియామకమా!

నవతెలంగాణ- తుంగతుర్తి

భావి భారత పౌరులను తీర్చిదిద్దే ఉపాధ్యాయుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉంది.రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో వేలాది ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సబ్జెక్టు టీచర్లు లేక పాఠశాలల్లోని విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. వేలాదిమంది అర్హత కలిగిన ఉపాధ్యాయులు పదోన్నతుల కోసం గత ఎనిమిది సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నారు. అయినా టీచర్లకు ప్రమోషన్లు ఇవ్వరు, ఖాళీ పోస్టులు భర్తీ చేయరు, ఇది కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల దుస్థితి.

రాష్ట్రంలోని మొత్తం డిపార్ట్‌మెంట్లలో ఎనిమిదేండ్లుగా ప్రమోషన్లు ఇవ్వని ఏకైక డిపార్ట్‌మెంట్ విద్యాశాఖే. అది కేవలం టీచర్లకు మాత్రమే ప్రమోషన్స్ ఇవ్వరు.అదే శాఖలో బోధనేతర సిబ్బందికి నెల నెల ఖచ్చితంగా ప్రమోషన్లు ఇస్తున్నారు. వాస్తవానికి టీచర్లకు ప్రమోషన్లు కల్పించడానికి ఇప్పుడు ఎలాంటి అభ్యంతరాలు లేవు, కేవలం టీచర్ల బదిలీలపై మాత్రమే రాష్ట్ర హైకోర్టు స్టే విధించింది. రాష్ట్ర ఉన్నతాధికారుల్లో చిత్తశుద్ధి లోపించడం, పాలకుల పట్టింపు లేకపోవడం టీచర్లకు ప్రమోషన్లు దక్కడం లేదు. సంవత్సరాల తరబడి పదోన్నతులు కల్పించకపోవడంతో ఉపాధ్యాయులకు తీవ్ర ఆవేదన కలుగుతుంది.నియామకమైన పోస్టుల్లోనే సర్వీస్ కాలమంతా పనిచేసి,చివరికి ఒక్క ప్రమోషన్ కూడా పొందకుండానే రిటైర్ అయ్యే పరిస్థితి దాపురిస్తుందేమోనని టీచర్లు బాధపడుతున్నారు. అర్హతలు ఉండి,ఖాళీ పోస్టులు ఉన్నప్పటికీ పదోన్నతికి నోచుకోకుండా వందలాది మంది టీచర్లు ఇప్పటికే సర్వీస్ నుంచి రిటైర్ అయ్యారు.

విద్యా వ్యవస్థ గాడిన పడేనా! విద్యా వ్యవస్థపై చిన్న చూపు ఎందుకు

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు ఏర్పాటు తర్వాత చాలా సందర్భాల్లో సాక్షాత్తు ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ ఉద్యోగానికైనా ప్రమోషన్ తప్పనిసరి అని అప్పుడే ఉత్సాహంగా పనిచేస్తారని చాలా సందర్భాల్లో అన్నారు. కానీ నేటి పరిస్థితి దానికి విరుద్ధంగా ఉంది అనడంలో సందేహం లేదు.ఎలాంటి ప్రమోషన్ లేకుండా నియామకమైన పోస్టులోనే ఏళ్ల తరబడి కొనసాగే టీచర్ తమ విధి నిర్వహణలో ఉత్సాహం చూపగలరా? కెసిఆర్ 9 సంవత్సరాల పరిపాలనలో కేవలం ఒకే ఒక్కసారి 2015లో మాత్రమే ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించారు.ఆ తర్వాత ప్రమోషన్ల ప్రసక్తే లేదు.పాఠశాలల పర్యవేక్షణ పోస్టులైన మండల విద్యాశాఖ అధికారుల పోస్టుల భర్తీ పరిస్థితి మరి ఘోరంగా ఉంది. చివరిసారిగా 2005లో ఈ పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేశారు. 18ఏండ్లుగా ఒక్క ఎంఈఓ పోస్టు కూడా నియమించలేదు. సబ్జెక్టు టీచర్లు లేకుండా విద్యా వ్యవస్థను పటిష్టం చేయడం ఎలా? కరోనా నుండి నేటి వరకు ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయకపోగా, కనీసం విద్యా వాలంటీర్ల నియామకం కూడా లేకపోవడంతో సంవత్సరాల కొద్దీ ఉపాధ్యాయులు లేకుండానే విద్యార్థులు పదవ తరగతి పూర్తి చేసుకుంటున్నారు.

ఉపాధ్యాయ సంఘాలలోని అనైక్యతయే మోషన్ల లేటుకు కారణం

రాష్ట్రంలోని ఉపాధ్యాయ సంఘాల విభేదాల వల్లనే ప్రమోషన్ల లేటుకు కారణం అనేది జగమెరిగిన సత్యం. ఇప్పటికైనా అన్ని ఉద్యోగ సంఘాలు ఒకటిగా ఉండి ప్రమోషన్లకు సహకరించాలనేదే ఉపాధ్యాయ సంఘాల డిమాండ్.స్కూల్ అసిస్టెంట్, హై స్కూల్ హెడ్మాస్టర్, పోస్టులతో పాటు ఎంఈఓ, డైట్ లెక్చరర్, డిప్యూటీ డిఈఓ,డీఈవో పోస్టులను సైతం పదోన్నతులు ద్వారా కల్పించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

ఏండ్లతరబడిగా ప్రమోషన్లు లేవు

యూటీఎఫ్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి వెలుగు రమేష్



వృత్తులన్నింటిలో ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది. అలాంటి ఉపాధ్యాయ వృత్తిని ప్రభుత్వం విస్మరిస్తుంది. ఎనిమిదేండ్లు ప్రమోషన్లు లేని ఏకైక శాఖ విద్యాశాఖ లో పనిచేస్తున్న ఉపాధ్యాయులే. అర్హత అనుభవం ఉండి కూడా ప్రమోషన్లు లేక ఎంతో మంది ఉపాధ్యాయులు ఎంపికైన పోస్టుతోనే రిటైర్ అవుతున్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పదోన్నతులు కల్పించాలని,ఖాళీ పోస్టులు నింపి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పాటుపడాలి. ఉపాధ్యాయుల ప్రమోషన్ల విషయంలో అన్ని సంఘాలు ఐక్యమత్యంగా పోరాటం చేయడానికి కలిసి రావాలి.

తెలంగాణ పారిశ్రామిక ప్రగతి దేశానికే ఆదర్శం

- నాలుగు తరాలు గుర్తుండే పనులు చేయాలన్నదే ప్రభుత్వ సంకల్పం
- 36 ఎకరాల్లో ఆటో నగర్‌కు శంకుస్థాపన
- భూములు కోల్పోయిన బాధితులకు భరోసానిచ్చిన మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ -సూర్యాపేట రూరల్



తెలంగాణ పారిశ్రామిక ప్రగతి దేశానికే ఆదర్శమని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం దశాబ్ది ఉత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న కార్మిక ప్రగతి కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రానికి సమీపంలో సూర్యాపేట మండలం ఇమాంపేట గ్రామంలో 36 ఎకరాల స్థలంలో ఆటో నగర్ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. దశాబ్దాల తరబడి గోసపడ్డ తెలంగాణ ప్రజలు అనతికాలంలోనే పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అనూహ్యమైన ప్రగతి సాధించి శాఖల వారిగా ఉత్సవాలు నిర్వహించుకోవ డం సంతోషంగా ఉందన్నారు. ఏ లక్ష్యం కోసం రాష్ట్రం ఏర్పాటు చేసుకున్నామో ఆ లక్ష్యం నెరవేరే దిశగా తెలంగాణ ముందుకు సాగుతుందన్నారు. గ్రామాల్లో రైతులు గ్రామ, వన దేవతలను పూజించే సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ దశాబ్ది ఉత్సవాల్లో దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు వేదికలు, వ్యవసాయ క్షేత్రాల్లో రైతులతో ఉత్సవాలు చేసుకున్నామన్నారు. గతంలో సబ్ స్టేషన్‌లపై దాడులు జరిగిన పరిస్థితుల నుంచి సబ్ స్టేషన్‌లలోనే ఉత్సవాలు చేసుకునే స్థితికి తెలంగాణ చేరిందన్నారు. పోలీసులకు, ప్రజలకు మధ్య తీవ్రమైన అఘాదం ఉండేదని ప్రస్తుతం పోలీసులతో మమేక మై ప్రజలు ఉత్సవాల్లో పాల్గొనడం తెలంగాణలో పరడవిల్లుతున్న శాంతి భద్రతలకు నిదర్శనమన్నారు. కరెంట్ కోసం ఎదురు చూసిన కార్మికులు నిరంతర కరెంట్‌తో జీవితాల్లో వెలుగులు నింపుకున్నారని పేర్కొన్నారు. తెలంగాణపై అక్కసు వెళ్లగక్కే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తమతో విడిపోయిన తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందుందని ఇటీవల జరిగిన తెలుగుదేశం ప్లీనరీలో వ్యాఖ్యానించడం తెలంగాణ అభివృద్ధిలో ఎంత ముందుందో అర్థం చేసుకోవాలన్నారు. దేశంలో నెంబర్ ఇంద్రస్టియల్ పార్కుగా దండు మల్కాపూర్ అవతరించిందని, పారిశ్రామిక రంగంలో 22 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. అన్ని రంగాల్లో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరిగాయని , గతంలో ఉపాధి కోసం వలసలు పోయిన రాష్ట్రంలో వలసలు వచ్చే పరిస్థితికి చేరుకుందన్నారు. తొమ్మిందేడ్ల డబుల్ ఇంజన్ సర్కార్ పాలనలో వారానికి రెండు రోజుల పవర్ హాలిడే కొనసాగుతుందని తెలంగాణలో కరెంట్ పొమ్మన్నా పోయే పరిస్థితి లేదన్నారు. బీజేపీ గుడి, మసీదులతో రాజకీయ పబ్బం గడుపుతుందని ఎటువంటి హడావుడి లేకుండా ఐదు వందల ఏండ్లు గుర్తుండేలా యాదాద్రి నిర్మాణాన్ని చేసిన ఘనత సీఎం కేసీఆర్‌ది అన్నారు. కర్నాటకలో ప్రత్యామ్నయం లేక నే కాంగ్రెస్‌ను గెలిపించారని, తెలంగాణలో బీఆర్ఎస్ వైపే ప్రజలు ఉన్నారని చెప్పారు. దేశంలో ఒక పట్టణం మురికి నీరు మరో పట్టణం తాగిన దుస్థితి సూర్యాపేట పట్టణానిదని ప్రస్తుతం కృష్ణా జలాలు త్రాగుతూ ఆరోగ్యవంతమైన సమాజం జిల్లాలో ఏర్పడిందన్నారు. ఆటో నగర్ నిర్మాణంలో భూమి కోల్పోయిన పేదలకు న్యాయం చేస్తానని అంతకంటే మంచి వ్యవసాయ భూమిని కేటాయించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, జిల్లా కలెక్టర్ వెంకట్రావు, అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, ఎంపీపీ రవీందర్ రెడ్డి, జెడ్పీటీసీ జీడి బిక్షం, ఎంపీటీసీ మామిడి కిరణ్, సర్పంచ్ పాముల ఉపేందర్, ఎంపీసీ పుట్ట కిషోర్, టీఎస్ఐఐసీ మేనేజర్ నాగరాజు, తహసీల్దార్ వెంకన్న, వివిధ రకాల కార్మిక యూనియన్‌ల నాయకులు జానిపాషా, బాలకృష్ణ గౌడ్, కడారి వెంకన్న, నాగిరెడ్డి, భగవాన్, సలీం, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్‌ను అరెస్ట్ చేయాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నేమ్మాది వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-సూర్యాపేట

భారతదేశ కీర్తి ప్రతిష్టలను పెంచి ప్రపంచ స్థాయిలో ఎన్నో పతకాలు సాధించిన మహిళ రైజర్ల పై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ ను వెంటనే అరెస్టు చేసి విచారణ జరపాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నేమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యం లో బుధవారం స్థానిక పాత వ్యవసాయ మార్కెట్ సమీపం లో నిర్వహించిన రాస్తా రోకో లో ఆయన మాట్లాడారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశం లో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు.మనువాద ధర్మాన్ని పాటిస్తున్న మోదీ బిజెపి పరి పాలించే రాష్ట్రాలలో మహిళలకు కనీస హక్కులు లేవని విమర్శించారు.పసి పిల్లలను వదలకుండా అత్యాచారాలు , హత్యలు చేస్తున్నారని ఆరోపించారు. అందులో భాగంగా నే భారత కుస్తీ పోటీల్లో పాల్గొని దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన రెజర్ల కు బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ శారీరకంగా మానసికంగా లొంగ దీసుకోని వారిని వేధించడం మొదలు పెట్టిన విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తెచ్చినా కాని పట్టించుకోక పోవడం దుర్మార్గమైన చర్యన్నారు. పైగా ఎంపీని కాపాడే ప్రయత్నం చేయడం మనువాద పోకడ తప్ప మరొకటి కాదన్నారు.నెలల తరబడి ఢిల్లీ నగరం లో దీక్షలు చేస్తున్న మహిళ రేజార్ల కు బెదిరించడం, బ్లాక్ మెయిల్ చేయడం దుర్మార్గమన్నారు. రోజు కోక మాట పూట కొక మాట మాట్లాడుతూ తప్పించుకొని తిరుగుతున్న బీజేపీ ఎంపీని తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం రాంబాబు, శీలం శ్రీనివాస్, రాధ కృష్ణ, శంకర్,లింగయ్య, రన్ మియా, వెంకన్న, నారాయణ, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాల వేడుకలకు ఉపాధి కూలీలు

- ఏ జీవో ప్రకారం తరలిస్తున్నారో అధికారులు సమాధానం చెప్పాలి
- అధికార పార్టీకి అనుకూలంగా పనిచేస్తున్న అధికారులు
- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు



నవతెలంగాణ-చివ్వెంల

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల సంబరాలకు ఉపాధి కూలీలను ఏ జీవో ప్రకారం తరలిస్తున్నారో సంబంధిత అధికారులు సమాధానం చెప్పాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు. బుధవారం చివ్వెంల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం ప్రకారం పని చేసిన కూలీలకు వేతనం ఇవ్వాలని ఉపాధి హామీ చట్టం చెబుతుంటే అధికారులు అధికార పార్టీకి అండగా ఉంటూ దశాబ్ది ఉత్సవాల సంబరాలకు ఉపాధి కూలీలను తరలించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. మరోపక్క దశాబ్ది ఉత్సవాల సంబరాలకు వచ్చిన వారికి ఫుల్ హాజరు వేస్తామని అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఎంపీడీవోలు, ఏపీవోలు, పంచాయతీ కార్యదర్శులు, అధికార పార్టీకి వత్తాసు పలుకుతూ ఉపాధి హామీ చట్టస్ఫూర్తికే విఘాతం కలిగించే విధంగా వ్యవహరిస్తున్న వారిపై జిల్లా కలెక్టర్, పిడి వెంటనే విచారణ చేసి వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన పోరాటాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు.

వైభవంగా లక్ష జన హారతి

- ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ వెంకట్రావు



నవతెలంగాణ-పెన్‌పహాడ్

తెలంగాణ దశాబ్ది వేడుకలలో భాగంగా బుధవారం కాళేశ్వరం జలాలకు లక్ష జన హారతి అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు గాజులమల్కాపురం గ్రామంలోని జలాల వద్దకు ఎంపీపీ నెమ్మాది భిక్షం, జడ్పీటిసి మామిడి అనితఅంజయ్యల ఆధ్వర్యంలో చేరుకొని వేదమంత్రాల మధ్య జల హారతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మెన్ వెన్న సీతారాంరెడ్డి, సర్పంచ్ బండి ధనమ్మ రామకృష్ణారెడ్డి, ఎంపీటీసీ వాంకుడోతు సైదా జ్యోతి, ఇరిగేషన్ ఉమ్మడి జిల్లా అధికారి బద్రు నాయక్, తహాసిల్దార్ అమనగంటి శేషగిరిరావు, ఇన్‌చార్జి ఎంపీడీవో బాణాల శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంగరి యుగందర్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం జలాలతో బీడు భూములు సస్య శ్యామలం

- ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్



నవతెలంగాణ-నాగారం

కాలేశ్వరం జలాలతో ఎస్సారెస్పీ కాలువల ద్వారా తుంగతుర్తి నియోజకవర్గంలోని బీడు భూములు సస్య శ్యామలంగా మారాయని స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం లక్ష జన హారతి కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ఈటూరు గ్రామంలోని ఎస్ఆర్ఎస్పీ 71 డీబీఎం కాలువ నుండి ఫ్.కొత్తపల్లి గ్రామంలోని ఎస్ఆర్ఎస్పి 71డిపిఎం కాలువ వరకు లక్ష జనహారతి కార్యక్రమంలో భాగంగా గోదావరి జనాలకు జడ్పీ చైర్ పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావులతో కలిసి మహిళలు, రైతులు మంగళహారతులు, బంతిపూలు పసుపు కుంకుమలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. అపర భగీరథుడు సీఎం కేసీఆర్ వలననే కాళేశ్వరం ప్రాజెక్టు సాధ్యమైందన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణ ప్రాంతం లోని బీడు భూములు సస్స శ్యామలంగా మారాయని తెలిపారు. కులవృత్తులకు రూ.లక్ష పథకాన్ని సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టారన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందినవారు లక్ష రూపాయల కుల వృత్తుల పథకానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిడి కిరణ్ కుమార్, ఎంపీపీ కూరం మణి వెంకన్న, వైస్ ఎంపీపీ గుంతకండ్ల మణిమాల, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమ్మినేని స్రవంతి సతీష్, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్య, తాసిల్దార్ హరిచంద్ర ప్రసాద్, ఎస్సారెస్పీ డిఈ పిచ్చయ్య, ఎంపీడీవో శోభారాణి, మండల పార్టీ అధ్యక్షులు కల్లట్లపల్లి ఉప్పలయ్య, సర్పంచులు పేరాల సరిత యాదగిరి, బోయినీ శోభ లింగములు, యారాల నరసింహారెడ్డి, కుంభం కరుణాకర్, నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గుడిబండలో బగ్గుమన్న రాజకీయ దుమారం

- దళిత బంధు అవినీతిని ఎండగట్టిన అఖిలపక్ష నాయకులు
- దళితబంధు ఆరోపణలు నిజం కాదా
- లబ్ధిదారులే ఆరోపించిన తరువాత ఇంకా ఎవరు రుజువు చేయాలి



నవతెలంగాణ-కోదాడరూరల్

దళిత బంధులో జరిగిన అవినీతిపై మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ఒకరిపై ఒకరు ఘాటుగా విమర్శలు చేసుకోవడంతో రాజకీయ దుమారం చెలరేగింది. బుధవారం గుడిబండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్‌రెడ్డి నివాసంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తూ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్‌రెడ్డి మాట్లాడారు. ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన మాటలు నిజమైతే ముక్కు నేలకు రాస్తానని ఎంపీపీ అన్నారన్నారు. అసలు ఆరోపణలు చేసింది ఉత్తంకుమార్‌రెడ్డి కాదు కాంగ్రెస్ పార్టీ నాయకులు కాదు దళిత బంధు తీసుకున్న లబ్దిదారులేనని, దళిత బంధు పథకంలో అవినీతి జరిగిందని ఆరోపణలు చేశారని తెలిపారు. ఆరోపణలు నిజం కాదా అని ప్రశ్నించారు. సొంత పార్టీ నాయకులపైనే కేసులు పెట్టిన చరిత్ర వాళ్లది అని ఎంపీపీని ఘాటుగా విమర్శించారు. అనంతరం బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి పిల్లుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ దళిత బంధు పథకంలో జరిగిన అవినీతి గురించి మాట్లాడారు. పథకం కోసం లబ్దిదారు నుండి పేరు రాయడం కోసం రెండు లక్షల నుండి మూడు లక్షల వరకు తీసుకోవడం జరిగిందని, అవి కూడా అప్పులు తీసుకుని వచ్చి లబ్దిదారులు కట్టారని వచ్చినదానిలో నలుగురుకి పంచి ఆదేవిధంగా నలుగురి వద్ద కూడా తీసుకున్నారని ఆరోపించారు. అనంతరం లబ్దిదారుడు సిద్దు మాట్లాడుతూ పశువుల దానా బిల్లుల కోసం ఎంపీపీని అడిగామని ఏం చేసుకుంటారో చేసుకోమని అనడంతో, జూన్ రెండో తేదీన కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్దామని వెళ్లేమని అక్కడ ధర్నా నిర్వహిద్దామని అనుకున్నామన్నారు. పెద్దబ్బాయి, కుక్క డప్పు నాగరాజు, వరప్రసాద్ రెడ్డి, కుక్కుడపు సైదులు నాకు ఎలాంటి ఫోన్లు చేయలేదని అన్నారు. వారిపై తప్పుడు ప్రచారం ఎంపీపీ చేశారని మా అంతట దళితులము మేమే ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి దగ్గరికి వెళ్లి దళిత బంధులో జరిగిన అవినీతి గురించి తెలియజేశామని చెప్పారు. సోమవారం రాత్రి ఎంపీపీ అనుచరుడు తన స్నేహితుడు బైక్ పై వచ్చి నీపై క్రిమినల్ కేసులు పెడతారు, డీఎస్పీ రాయకుండా చేస్తారనడంతో భయపడి అతనితో కలిసి ఎంపీపీ ఇంటికి వెళ్లినట్టు చెప్పారు. అక్కడ ఎంపీపీ మాట్లాడుతూ ఇది అంతా ప్రతిపక్షాలు చేస్తున్న కుట్ర అని చెప్పాలి అని నీకు లక్ష రూపాయలు ఇచ్చినట్లు, మంగళవారం జరిగే ప్రెస్ మీట్‌లో చెప్పాలి అని ఒత్తిడి చేశారని ఆరోపించారు. 12 మంది దళితుల కోసం మేము పోరాడుతున్నాం మేము మీకు ఇచ్చిన 24 లక్షల రూపాయలు ఇవ్వాలని తేల్చి చెప్పానని అన్నాడు. నిన్న ఎంపీపీ చేసిన ఆరోపణలు మొత్తం అవాస్తవమని వారు తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎండి రఫీ, పులి రాజారావు, పులి రామయ్య, ఈర్ల నరసింహారెడ్డి, మాదా సైదులు, సోమపంగు శ్రీను, ఎస్ కే జాను మియా, రామకృష్ణారెడ్డి, కే సైదులు, బీఎస్పీ నాయకులు, దళిత బంధు అభ్యర్థులు పాల్గొన్నారు.

నూతన భవనాలకు శంకుస్థాపన



నవతెలంగాణ- బీబీనగర్

మండలంలోని జములాపేట్, చిన్నరావులపల్లి, ముగ్దుంపల్లి, గ్రామాల్లో నూతనంగా నిర్మించానున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ల భవన నిర్మాణాలకు బుధవారం భువనగిరి ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. నెమురుగొముల గ్రామంలో వాడ వాడలో తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు, గ్రామంలో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులు వెంటనే ప్రారంభించాలని స్థానిక ప్రజాప్రతినిధులకు ప్రభుత్వ అధికారులను ఆదేశించారు, ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ధృడ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం వైద్య సేవలను విస్తరిస్తుందని అందులో భాగంగానే సబ్ సెంటర్ ల నిర్మాణాన్ని చేపడుతున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో వారి వెంట ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్, జడ్పిటిసి గోలి ప్రణీత పింగళ్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు రాచమల్ల శ్రీనివాస్, చింతల సుదర్శన్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు తోడ్పాటు అందిస్తా



నవతెలంగాణ -ఆలేరుటౌన్

క్రీడాకారులకు తన వంతుగా తోడ్పాటు అందిస్తానని, మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య అన్నారు. ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో మహేంద్ర యువసేన ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న క్రికెట్ పోటీలను సందర్శించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు అంటే తనకు మక్కువ అని ,క్రీడలతో , దేహ దారుఢ్యం పెంచుకోవాలని సూచించారు.అనంతరం క్రీడాకారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మహేంద్ర యువసేన సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలు ప్రగతికి సోపానాలు



నవతెలంగాణ -ఆలేరురూరల్

ప్రభుత్వ పాఠశాలలు ప్రగతికి సోపానాలు అని శర్బనాపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి అన్నారు. బుధవారం గ్రామంలో మన ఊరు మనబడి కార్యక్రమంలో విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులను పంపించి ప్రైవేటు పాఠశాలలకు వెళ్లకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ సిరిగిరి సారయ్య మాజీ సర్పంచ్ సీత శ్రీహరి, ఉపాధ్యాయుడు జూల రాములు, అంగన్వాడి టీచర్ బోడ యాదలక్ష్మి ,గ్రామస్తులు అంగడి బిక్షపతి ,మధ్యల కుమార్ ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

'జోరుగా ఇసుక అక్రమ రవాణా'

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరులో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతుందని బీజేపీ నాయకులు బందెల సుభాష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆలేరు పట్టణంలో గృహ అవసరాల నిమిత్తం స్థానిక తహసీల్దార్ రామకృష్ణ వారానికి రెండు రోజులు చొప్పున ట్రాక్టర్ల నెంబర్లపై రోజుకు రెండు ట్రిప్పుల చొప్పున ఆలేరు పెద్ద వాగు నుండి అనుమతులు జారీ చేస్తే ఇదే అదనుగా కొందరు ఇసుక అక్రమ రవాణా దారులు అడ్డూఅదుపు లేకుండా దాదాపు పది ట్రిప్పులు ప్రయివేటు వెంచర్ల వ్యక్తులకు ఇతర మండల గ్రామాల వారికి అక్రమంగా డంపింగ్ చేస్తూ అమ్ముకుంటున్నారని పేర్కొన్నారు పోలీస్ , అధికారుల నిఘా కొరవడడంతో ఇసుక దందా విచ్చలవిడిగా కొనసాగుతుందని ఆరోపించారు. వర్షాల వల్ల ఆలేరు పెద్దవాగులో ఇసుకమేటలు ఏర్పడి భూగర్భ జలాలు పెరిగాయని వాగులో అక్రమార్కులు భారీ స్థాయిలో ఇసుక తీయడం వలన,భూగర్భ జలాలు అడుగంటి సాగునీరు లేక రైతులు తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని తెలిపారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టకుంటే ఆందోళనలు చేపడ్తామని హెచ్చరించారు.

ఉమెన్ రైట్స్ క్లబ్ సమావేశానికి నాగయ్య

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఈ నెల 8, 9,10 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాజమండ్రిలో జరుగు జాతీయస్థాయి ఉమెన్స్ రైట్స్ క్లబ్ సమావేశానికి, యాదాద్రి భువనగిరి జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి, ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు , వ్యాయామ ఉపాధ్యాయులు, జిల్లా క్రీడల నిర్వాహకులు పూల నాగయ్య ఎంపిక అయ్యారు. సమావేశాలకు హాజరుకానున్నట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

గీత కార్మికునికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ -రామన్నపేట

ఈదురుగాలులకు తాటిచెట్టుపై నుండి జారిపడడంతో గీత కార్మికునికి తీవ్రగాయాలైన సంఘటన బుధవారం మండలంలోని మునిపంపుల గ్రామంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మునిపంపుల గ్రామానికి చెందిన గీత కార్మికుడు పాండు రోజు మాదిరిగానే తాటి చెట్టు ఎక్కి మెరపెడుతున్న సమయంలో ఒక్కసారిగా విపరీతమైన ఈదురుగాలి రావడంతో ప్రమాదవశాత్తు చెట్టు పైనుండి కింద పడ్డాడు. పాండుకు తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయంలో అటువైపుగా బైక్‌పై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులు అతని గమనించి స్థానికులకు తెలియజేశారు. వెంటనే అతన్ని చికిత్సనిమిత్తం రామన్నపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

బీర్ల ఐలయ్యకు స్వామి వివేకానంద జాతీయ అవార్డ్

నవతెలంగాణ- యాదగిరిగుట్ట



యాదగిరిగుట్ట పట్టణంలోని బీర్ల నిలయంలో బుధవారం స్వామి వివేకానంద సొసైటీ ఫర్ రూరల్, అర్బన్ డెవలప్‌మెంట్ జాతీయ అధ్యక్షుడు కొడిమల మహేందర్ కుమార్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్యను కలిసారు. నిత్యం ప్రజలతో ఉండి ప్రజాసేవ చేస్తున్నందుకు గాను స్వామి వివేకానంద జాతీయ అవార్డును ఐలయ్యకు అందజేశారు. ప్రజలతో నిత్యం అందుబాటులో ఉండి సేవ చేసుకునే అదృష్టం కల్పించినందుకు తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైడ్ ఆర్మీ పురుషోత్తం చారి, శ్రీకాంత చారి తదితరులు పాల్గొన్నారు.

మధుకు నివాళులు



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణ కేంద్రానికి చెందిన పెడకంటి మధు ఆత్మహత్య చేసుకున్నాడు. బుధవారం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మధు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట సింగిల్విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, సిపిఎం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపగోని లక్ష్మణ్, కౌన్సిలర్ సుల్తాన్ రాజు, బొడిగె బాలకృష్ణ గౌడ్, తాడూరి పరమేష్, అచ్చిని గణేష్, ఎండి కాసిం, పెడకంటి ప్రవీణ్ ఉన్నారు.

బీసీబంధు అమలు చేయాలి

నవతెలంగాణ-మోత్కూరు

రాష్ట్ర జనాభాలో 60శాతం ఉన్న బీసీలకు కూడా దళితబంధులానే బీసీబంధు పథకం అమలు చేసి రూ.10 లక్షలు ఇవ్వాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం మోత్కూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్ల పాలనలో బీసీలతో జెండాలు మోయిస్తూ ఓటు బ్యాంక్ గానే వాడుకుంటుందని విమర్శించారు. బీసీలను రాజకీయంగాఎదగనివ్వకుండా కుట్ర చేస్తున్నారని, తెలంగాణ వస్తే స్వరాష్ట్రంలో బీసీలు అన్ని రంగాల్లో అభివృద్ధిచెందుతారని ఆశపడితే వారి ఆశలు అడియాశలయ్యాయన్నారు. రానున్న ఎన్నికల్లో లబ్ది పొందడానికే ప్రభుత్వం కొత్త జిమ్మిక్కులకు తెర లేపిందని, బీసీ ఓట్లను ఆకర్షించేందుకు రూ.లక్ష రుణాలు ఇస్తామని ఆశ చూపుతుందని విమర్శించారు. బీసీలనుమాయమాటలతోమోసం చేయాలని చూస్తే తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు.

రెజ్లర్ల పై లైంగిక వేధింపులకు పాల్పడిన ఎంపీని అరెస్టు చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం



బీబీనగర్

నవతెలంగాణ- బీబీనగర్

భారత్ రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ ని వెంటనే అరెస్ట్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరు మల్లేశ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, బుధవారం నాడు సిఐటియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా బీబీనగర్ మండల కేంద్రంలో ఆ సంఘం ఆధ్వర్యంలో బీజేపీ ఎంపీ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెజ్లర్లపై లైంగిక దాడి చేసి అనేకమంది రేజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ రేజ్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు భూషణ్ చరణ్ సింగ్ ని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు, కామన్వెల్త్ క్రీడల్లో ఒలంపిక్స్ క్రీడల్లో దేశానికి పథకాలు తీసుకువచ్చి దేశ ప్రతిష్టను ప్రపంచానికి చాటితే బిజెపి ఎంపీ ఆ క్రీడాకారులపై లైంగిక దాడికి పాల్పడి దేశ ప్రతిష్టను అప్రతిష్ట పాలు చేశారని విమర్శించారు. రెజ్లర్లు చేస్తున్న పోరాటానికి యావత్ దేశం అండగా ఉందని ప్రజా సంఘాల మద్దతు ఉంటుందని, విజయం సాధించేవరకు సీఐటీయూ వారికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి మాజీ జిల్లా కమిటీ సభ్యులు బండారు శ్రీరాములు, జీఎంపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఎల్లాముల సత్యనారాయణ, నాయకులు పాశం బాలయ్య, పొట్ట శోభ, ఓట్ల లింగమ్మ, పొట్ట ఈశ్వరమ్మ, దేవమ్మ, ఆంజనేయులు,డీవైఎఫ్ఐ నాయకులు మంద కిరణ్ కుమార్, మల్లేష్, పోచమ్మ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న బీజేపీ ఎంపీ బ్రిజ్‌భూషణ్‌ను వెంటనే అరెస్టు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఆ సంఘం ఆధ్వర్యంలో ఢిల్లీలో రెజ్లర్లు చేస్తున్న పోరాటానికి మద్దతుగా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్రంలో తర్వాత మహిళలు, దళితులు, అట్టడుగు వర్గాల పైన దాడులు, దౌర్జన్యాలు పెరిగాయన్నారు. దేశానికి పథకాలు తీసుకొస్తూ దేశ పరువును కాపాడుతున్న రెజ్లర్లపై అసోసియేషన్ అధ్యక్షులు అయిన అసోసియేషన్ చైర్మెన్ బ్రిజ్‌భూషణ్ లైంగిక వేధింపులకు పాల్పడ్డారన్నారు. అతినిపై ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన ప్రభుత్వం పట్టించుకోలేదని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన గాని పట్టించుకోవడంలేదని చివరికి సుప్రీంకోర్టును సంప్రదించారని తెలిపారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ బుక్ చేసినా ఎంపీని అరెస్టు చేయకపోవడం దేశ ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. వెంటనే ఎంపీని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ర్యకలశ్రీశైలం, మైలారం లక్ష్మయ్య, ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు మైసయ్య, యూనియన్ నాయకులు మైసయ్య, మల్లయ్య,



బొమ్మలరామారం

రాములు, హరీష్, సుశీల, బాలమణి ,పెంటమ్మ, శంకరయ్య, మంజుల, మరియమ్మ, తదితరులు పాల్గొన్నారు.

చెరువుల పండగ షురూ

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం



నేటి నుండి మండలంలో ఊరురా చెరువు పండగలు ప్రారంభం కానున్నాయి. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఊరూర చెరువు పండుగలు నిర్వహించేందుకు నిధులు మంజూరు చేసింది. మండలంలో 31 గ్రామపంచాయతీలు ఉండగా 56 చెరువులను మిషన్ కాకతీయ పథకం కింద పునరుద్ధరణ కార్యక్రమం చేపట్టింది.ఆ గ్రామాల పరిసర ప్రాంతంలో గల 24 చెరువుల వద్ద పండగలు జరిపేందుకు అధికార యంత్రాంగం పూర్తిగా ఏర్పాట్లు చేసింది.పండగ ఖర్చుల కింద ముందస్తుగా ప్రభుత్వం ఒక్కో చెరువుకు రూ.20వేల చొప్పున కేటాయించినట్లు తెలిసింది. చెరువు పండుగలు సజావుగా జరిపేందుకు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతోపాటు,మరో ఎనిమిది మంది మండల స్థాయి అధికారులతో పాటు ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లకు బాధ్యతలు అప్పగించారు. పండగలు జరిపేందుకు గుర్తించిన చెరువు కట్టలను శుభ్రం చేసి ముగ్గులు తోరణాలతో అలంకరించాలని, పరిసర ప్రాంతాల వద్ద సభా స్థలం గుర్తించి టెంట్లు వేసి వేదికలు ఏర్పాటు చేసి లైట్లువేయాలని,డప్పు వాయిద్యాల మధ్య కనీసం పదిమంది మహిళలు తగ్గకుండా ప్రజలు, ప్రజాప్రతినిధులు రైతులతో ఊరేగింపుగా బోనాలు బతుకమ్మలు తీయాలని, ప్రభుత్వం చేపడుతున్న ప్రగతి నివేదికలు చదివి వినిపించి అనంతరం విందు భోజనాలు ఏర్పాటు చేయనున్నారు.

చెరువు పండుగలు జరుపుకునే గ్రామాలు

.మల్లారెడ్డిగూడెం, లింగం వారి గూడెం, సర్వేలు ,అల్లం దేవి చెరువు ,.కొత్తగూడెం, పుట్టపాక, పల్లగడ్డ తండా, గుజ్జా ,కొతులాపురం, కంకణాలగూడెం, నారాయణపురం, గుడిమల్కాపురం, జనగాం, మహమ్మదాబాద్, వెంకంబాయ్ తండా, చిమిర్యాల, లచ్చమ్మ గూడెం, . పోర్లగడ్డ తండా, వాయిల్లపల్లి, చిల్లాపురం, గంగముల తండా, కడిలబావి తండా, తుంబాయి తండా, రాచకొండ గ్రామాల్లోని చెరువుల వద్ద వేడుకలు చేయనున్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నాను విజయవంతం చేయాలి

- వ్యకాస జిల్లా అధ్యక్షులు యాదగిరి

నవ తెలంగాణ-మోత్కూరు



ఉపాధి హామీలో పని చేస్తున్న కూలీలకు కనీస కూలీ, పెండింగ్ లో ఉన్న బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 8న కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి కోరారు. మున్సిపల్ కేంద్రంలోని సుందరయ్య కాలనీలో బుధవారం కూలీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టంలో కొలతలతో సంబంధం లేకుండా ప్రభుత్వం నిర్ణయించిన రోజు కూలీ రూ.272 ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న కూలీ డబ్బులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోబీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తేసే కుట్ర చేస్తుందని, బడ్జెట్ లో ప్రతియేటా కోత విధిస్తుందని ఆరోపించారు. మూడు, నాలుగు నెలలు గడుస్తున్నా డబ్బులు చెల్లించడం లేదన్నారు. మున్సిపాలిటీల్లో ఉపాధి హామీని రద్దు చేయడంతో కూలీ కుటుంబాలు పనిలేక ఇబ్బందులు పడుతున్నాయన్నారు. పని దినాలను 200 రోజులకు పెంచాలని, పెరిగిన నిత్యావసర ధరలతో రోజు కూలీ రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ, మండల కార్యదర్శి మెతుకు అంజయ్య, నాయకులు కందుకూరి నర్సయ్య, గుండు లక్ష్మీతీగల సావిత్రి, ఎండి.తహర్, జి.కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్



లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని లయన్స్ క్లబ్ భవన కార్యాలయంలో మున్సిపాలిటీ పరిధిలోని అంగన్వాడీ సెంటర్లకు క్లబ్ ఆధ్వర్యంలో కుర్చీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని అంగన్వాడీ టీచర్లకు కుర్చీలను పంపిణీ చేశారు. అదేవిధంగా ఆ క్లబ్ ఉచిత కంటి ఆసుపత్రి వద్ద సీసీ రోడ్డు నిర్మాణం చేయించాలని క్లబ్ సభ్యులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్ చింతల దామోదర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపగోని లక్ష్మణ్, కౌన్సిలర్ సుల్తాన్ రాజు, సభ్యులు దాచేపల్లి ప్రకాష్ గుప్తా, కాసుల వెంకటేశం, కటకం ప్రశాంత్, కొసనం రాంరెడ్డి, మొగుదాల రమేష్ గౌడ్, నాంపల్లి రమేష్, పోలోజు శ్రీనివాస చారి, ఉప్పు ఆంజనేయులు, వనం రాజు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

చెరువుల పండుగను విజయవంతం చేయాలి

నవతెలంగాణ -మోత్కూరు

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న చెరువుల పండుగలో రైతులు, ప్రజలంతా భాగస్వాములై విజయవంతం చేయాలని సింగిల్ విండో చైర్మెన్ కంచర్ల అశోక్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్ కోరారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం కేసీఆర్ చిన్ననీటి వనరులను అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతోమిషన్ కాకతీయ ద్వారా చెరువులు, కుంటలను పూడిక తీయించి అభివృద్ధి చేయడంతో చిన్ననీటి వనరులు సమృద్ధిగా పెరిగాయని, చెరువుల కింద ఆయకట్టుకు పుష్కలంగా నీరందుతుందన్నారు. బిక్కేరు వాగులో నీటి నిల్వలు పెంచేందుకు తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ రూ. కోట్ల నిధులు మంజూరు చేయించి చెక్ డ్యాంలు మంజూరు చేయించారని, ఇప్పటికే కొన్ని పూర్తికాగా, మరికొన్ని పూర్తయ్యే దశలోఉన్నాయని, దీంతో ఒక్కో చెక్ డ్యాం కింద రెండు, మూడు వేల ఎకరాలకు సాగునీరు అందుతుందనితెలిపారు.భాగంగా అన్ని రకాల సబ్సిడీలు ఇచ్చి ఆయిల్ ఫాం సాగును ప్రోత్సహిస్తున్నారని, ఇప్పటికే వందల ఎకరాల్లో ఆయిల్ ఫాం సాగు విస్తరించిందని తెలిపారు. గురువారం మోత్కూరు పెద్ద చెరువు కట్ట వద్ద నిర్వహించే చెరువుల పండుగలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఎల్ఈడీ టీవీ బహూకరణ

నవతెలంగాణ- భువనగిరిరూరల్

భువనగిరి జిల్లా ప్రభుత్వాస్పత్రిలోని డయాలసిస్ కేంద్రానికి బుధవారం బీఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్ ఎల్ఈడీ టీవీని బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజువారి వచ్చే డయాలసిస్ పేషెంట్లకు డయాలసిస్ చేయించుకోనీకి మూడు నుంచి నాలుగు గంటల సమయం పడుతుందని, వారికి ఇబ్బంది కలగవద్దని ఆలోచనతో అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు జనగాం పాండు , డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

10నలోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఈ నెల 10న స్థానిక కోర్టులో నిర్వహించే నేషనల్ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై జి.వెంకట శ్రీనివాస్ బుధవారం ప్రకటనలో తెలిపారు. కేసులు రాజీ చేసుకునేందుకు అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ- ఆలేరు రూరల్

మండలంలోని తూర్పుగూడెంలో ఇటీవల మృతిచెందిన కోరుకొప్పుల రాములు కుటుంబాన్ని బుధవారం గ్రామ సర్పంచ్ వంగల శ్రీశైలం పరామర్శించారు. కుటుంబానికి రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బండి నరేందర్,వంగ శాంతమ్మ,వార్డు సభ్యులు బండి రజిత,రాజు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణలో నీటి కష్టాలు తీరాయి

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

నవతెలంగాణ- భువనగిరి

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ప్రజలకు మంచినీటి కష్టాలు రైతులకు నీటిపారుదల కష్టాలు తీరాయని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి తెలిపారు. పట్టణంలో హైదరాబాద్ చౌరస్తా వద్ద గల వైఎస్సార్ గార్డెన్స్‌లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సాగునీటి దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం సమయంలోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో విద్యుత్ సమస్య గాని నీటి సమస్య గాని ఏ విధంగా పరిష్కరించాలో ముందుగానే ఆలోచించి నా ఒక విజన్ ఉన్న నాయకుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. దేశంలోనే అతిపెద్ద ప్రాజెక్టు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రైతు కష్టాలను తీర్చిన రైతు బాంధవుడు కేసీఆర్ అని తెలిపారు. పట్టణంలో రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్లలో బతుకమ్మ ఆడిన తర్వాత బతుకమ్మలు వేయడానికి చెరువులలో నీళ్లు లేవని జేసీపీ తో తొవ్వించి వాటర్ ట్యాంకులతో నీళ్లు పోసి అందులో వేసామని తెలిపారు. ప్రస్తుతం ఇప్పుడు బస్వాపూర్ ప్రాజెక్టు వల్ల బీబీనగర్ పెద్ద చెరువులో కానీ భువనగిరి పెద్ద చెరువులో గాని నీరు పుష్కలంగా ఉన్నాయని ఈ ఘనత కేసిఆర్ దే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సాగునీటిపారుదల అధికారులు, మార్కెట్ కమిటీ, గ్రంథాలయ చైర్మన్లు పాల్గొన్నారు.

ఊపిరి ఉన్నంతవరకు ఎర్రజెండా పట్టిన మల్లయ్య

నవతెలంగాణ- ఆలేరురూరల్

ఊపిరి ఉన్నంతవరకు ఎర్రజెండా పట్టి నిత్యం పార్టీ కార్యక్రమాలకు ముందుండి నడిపించిన వ్యక్తి మామిడాల మల్లయ్య అని సర్పంచ్ పులగం పద్మ యాదిరెడ్డి కొనియాడారు. .బుధవారం మండలం లోని పటేల్ గూడెం గ్రామంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు మాజీ వార్డు సభ్యులు మామిడాల మల్లయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన భౌతికకాయాన్ని మండల కమిటీ ఆధ్వర్యంలో ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు నల్ల మాస తులసయ్య, నాయకులు కొండం సుధాకర్ రెడ్డి, బండ శ్రీనివాస్, మామిడాల శ్రీనివాస్ పాల్గొన్నారు.



నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖులు

నవతెలంగాణ -ఆలేరుటౌన్

పట్టణంలో బుధవారం దినేష్ గార్డెన్‌లో పట్టణానికి చెందిన భువనగిరి నరసయ్య కుమారుడు, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి భువనగిరి గణేష్ వివాహం జరిగింది. నూతన వధూవరులను సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య అక్షింతలతో ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం,డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ ,డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్ , జిల్లా కమిటీ సభ్యులు, ఎంఎ ఇక్బాల్ ,మండల కార్యదర్శి ధూపటి వెంకటేష్ , సిఐటియు మండల కన్వీనర్ మోరిగాడి రమేష్ ,ఎస్ఎస్ మాజీ డైరెక్టర్ మోరిగాడి చంద్రశేఖర్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బుగ్గ నవీన్ ,తదితరులు ఉన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ -ఆలేరురూరల్

మండలంలోని తూర్పు గూడెం గ్రామానికి చెందిన తిప్ప బత్తిని క్రాంతికి 60 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బుధవారం గ్రామ సర్పంచ్ వంగాల శ్రీశైలం అందజేశారు .ఈ కార్యక్రమంలో బండి నరేందర్, రాజు, ఆంజనేయులు, పండరి, సత్యనారాయణ, చంద్రగిరి ,రామచంద్ర ,బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



పేదింటి ఆడబిడ్డ వివాహానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం

నవతెలంగాణ-మోత్కూరు

నిరుపేద కుటుంబానికి చెందిన ఆడబిడ్డ వివాహానికి తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ ఆర్థిక సాయం అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. బుధవారం మున్సిపల్ కేంద్రానికి చెందిన నిరుపేద కూలీ మొదెళ్ల నర్సింహ కూతురు మౌనిక వివాహం కోసం ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మర్రి అనిల్ కుమార్ ఎమ్మెల్యే కిశోర్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే కిశోర్ కుమార్ బుధవారం ఆ కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఎమ్మెల్యే తమ ఆర్థిక పరిస్థితిని తెలుసుకుని సాయం చేయడం పట్ల నర్సింహ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు మర్రి అనిల్ కుమార్, మహిళా నాయకురాళ్ల దబ్బెటి శైలజ, ఇంద్రజ్యోతి పాల్గొన్నారు.

మల్లేశంకు సన్మానం



నవతెలంగాణ -ఆలేరుటౌన్

దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని ఆలేరు పట్టణానికి చెందిన పద్మశ్రీ అవార్డు గ్రహీత చింత కింది మల్లేశంను రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ కేటీఆర్, రాష్ట్రమంత్రి విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి,ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందరెడ్డి, కలెక్టర్ పమేలాసపతిలతో కలిసి సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు పురస్కరించుకొని జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

చెరువుల పండగను జయప్రదం చేయండి

నవతెలంగాణ-చింతపల్లి



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు భాగంగా ఊరురా చెరువుల పండుగకు గ్రామాలలోని ప్రతి హాజరై విజయవంతం చేయాలని కురుమేడు సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్ అన్నారు. బుధవారం కురుమేడు గ్రామంలోని పెద్ద చెరువు దగ్గర శుభ్రం చేయించారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శి వంశి, వార్డ్ మెంబర్స్, గోరటి మహేష్ కొండ్‌రెడ్డి రాములు, జల్లా కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

ఉత్తమ అధికారులకు ప్రశంసపత్రాలు అందజేత

నవతెలంగాణ-నాగార్జునసాగర్

తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది సంబురాల్లో భాగంగా నీటి పారుదల, ఆయకట్టు అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో విజయోత్సవాలు బుధవారం హాలియ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ విజయోత్సవాలలో భాగంగా నీటి పారుదల శాఖ ఉత్తమ అధికారులుగా ఈఈ మల్లికార్జున, డిప్యూటీ ఈఈ పరమేష్, ఏఈ కృష్ణయ్యకు శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే భగత్, సిఈ అజయ్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసపత్రాలను అందజేశారు.

బీజేపీ నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండల మాజీ ఎంపీపీ లపంగి వజ్రమ్మ ప్రేమ సాగర్, రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గతంలో కాంగ్రెస్ పార్టీని వీడి బీజేపీలో చేరిన 20 మంది కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బుధవారం హైదరాబాదులోని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ చలమల్ల కృష్ణారెడ్డి నివాసంలో ఆయన సమక్షంలో తిరిగి కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో చిట్యాల రంగారెడ్డి, ప్రవీణ్ రెడ్డి, మేడమాల జగత్‌రెడ్డి, ముడిగా నరసింహ, గోపిసేటి భాస్కర్ దశరథ, మైల సత్తయ్య, మేకల యాదయ్య మూర నరసింహ, తదితరులు,పాల్గొన్నారు.

నేటి నుంచి గ్రామదేవతల విగ్రహా, నాభిశిల ప్రతిష్ఠ మహోత్సవం

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

మండలంలోని దుగ్యాల గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీశ్రీశ్రీ కోదండ రామచంద్రస్వామి, అరుణాచల శివ, నంది, గణపతి, కీర్తిధ్వజ, అంజనేయ, నవగ్రహ, నాభిశిల ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాలు ప్రముఖ బుగ్వేద పండితులు బ్రహ్మశ్ర వేదమూర్తులు ఢేరం భాస్కర శర్మ ఆధ్వర్యంలో గ్రామ పురోహితులు బ్రహ్మశ్రీ చింతలపల్లి నారాయణ శర్మ, శ్రీనివాస శర్మ వేద పండితుల మంత్రోశ్చరణల నడుమ నేటి ఉదయం విఘ్నేశ్వరపూజతో కార్యక్రమాలు మోదలవుతాయని దేవస్థాన కమిటీ చైర్మన్ నర్రావుల లచ్చిరెడ్డి బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాలు ఆదివారం నాభిశిల ప్రతిష్టాపనతో ముగుస్తాయని, నేటి నుంచి ముగింపు వరకు ప్రతి రోజు మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. మండలంలోని పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దైవ దర్శనం చేసుకోవాలని తెలిపారు.

అంగన్‌వాడీ బడిబాట

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

మండలంలోని నెల్లికల్ అంగన్‌వాడీ రెండవ సెంటర్‌లో బుధవారం అంగన్వాడీ టీచర్స్ శ్రీదేవి ఆధ్వర్యంలో అంగన్వాడి బడిబాట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రాధమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గిర్వాని ముఖ్యఅతిథిగా హాజరై బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యకమంలో స్కూల్ టీచర్ శ్రీదేవి, ఆయమ్మ పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి హరీశ్‌రావును కలిసిన కౌన్సిలర్ రమేష్

నవతెలంగాణ-నాగార్జునసాగర్

ఆరోగ్యశాఖ మరియు ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో నందికొండ 5వ వార్డు కౌన్సిలర్, నాగార్జున సాగర్ నియోజకవర్గ ఆరె కటిక సంఘ అధ్యక్షుడు హీరేకార్ రమేష్ జీ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ కుల వృత్తుల పథకంలో తెలంగాణ రాష్ట్ర ఆరె కటిక వృత్తి దారులను చేర్చి పథకం అమలు అయ్యేలా చూడాలని మంత్రికి వినతి పత్రం అందజేశారు. వీరితో పాటు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కుమార్ నాయక్‌కు పరామర్శ

నవతెలంగాణ-చందంపేట

చందంపేట మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ నేనావత్ కుమార్‌నాయక్ ఇటీవల ప్రమాదానికి గురై దేవరకొండ పట్టణంలోని రాములు నాయక్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. బుధవారం వడ్త్య దేవేందర్ నాయక్, దేవరకొండ మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నర్సింహ, ఎంపీపీ జాను యాదవ్, యువజన నాయకులు మహేష్‌తో కలిసి కుమార్‌నాయక్‌ని పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను విచారించి వైద్య ఖర్చులకు తన వంతుగా కొంత ఆర్థిక సాయాన్ని అందించారు. అనంతరం వైద్యులతో మాట్లాడి కుమారు నాయక్ త్వరగా కోలుకునేల వైద్య సేవలను అందించాలని కోరారు.

జూన్ 10న నేషనల్ లోక్ అదాలత్

నవతెలంగాణ-వేములపల్లి

జూన్ 10న నేషనల్ లోక్ అదాలత్ నిర్వహించనునట్లు ఎస్ఐ శ్రీను బుధవారం ప్రకటనలో తెలిపారు. రాజీ చేసుకునే ఇరువర్గాలకు చెందినవారు జూన్ 6 నుండి10 వరకు సంబందిత పోలీస్ స్టేషన్‌లో హాజరవ్వాలన్నారు. వివిధ కేసుల్లో ఉన్నవారు తమ ఆధార్ కార్డులు తీసుకుని స్టేషన్‌లో సంప్రదించాలన్నారు. లోక్ అదాలత్ ద్వారా వివిధ రకాల కేసులను రాజీ చేసి శాశ్వత పరిష్కారం చూపనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

చెరువుల పండుగకు నిధుల కొరత

- నిధులు చాలక తలలు పట్టుకుంటున్న సర్పంచులు, కార్యదర్శులు
- పండుగ ఖర్చులను పెంచాలని డిమాండ్ చేస్తున్న సర్పంచ్, కార్యదర్శులు

నవతెలంగాణ-మునుగోడు



వెంకీ పెళ్లి సుబ్బి చావుకొచ్చింది అన్న చందంగా చెరువుల పండగ సర్పంచులకు, కార్యదర్శులకు తల పట్టుకునే పరిస్థితి తెచ్చిపెట్టింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా రాష్ట్రంలో 21 రోజులపాటు దశాబ్ద ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు శ్రీకారం చుట్టారు. ఉత్సవాల్లో భాగంగా గ్రామంలోని ప్రతి చెరువు వద్ద చెరువు పండుగను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కాని ఏర్పాట్లకు లక్షకుపైన ఖర్చు అవుతుంటే 20 నుండి 30 వేలు ఇచ్చి ఏర్పాట్లు చేయమంటే చేసేది ఎట్లా అని సర్పంచులు, కార్యదర్శులు వాపోతున్నారు. మునుగోడు మండలంలో మొత్తం 27 గ్రామాలలో 14 వేల 5 వందల 81 మంది జనాభా ఉండగా చెరువు పండగ నిర్వహణకు మునుగోడు మండల మొత్తానికి 9 లక్షల 72 వేల నిధులను మండల పరిషత్‌కు విడుదల చేయడంతో మండలంలోని 23 చెరువుల వద్ద వేయి నుండి 2 వేల మందితో చెరువు పండగ నిర్వహించేందుకు అధికారులు ప్రణాళికను సిద్ధం చేశారు. ప్రతి గ్రామానికి చెరువు పండుగ నివారణ ఖర్చుకు గ్రామంలోని జనాభా తమాషా ప్రకారం ప్రతి మనిషికి 21 రూపాయి చొప్పున గ్రామపంచాయతీకి మండల పరిషత్ నుండి నిధులను విడుదల చేశారు. కానీ ఆ నిధులతో చెరువు పండగకు అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు నిధులు సరిపోకపోవడంతో సర్పంచులు, కార్యదర్శులు ఏర్పాట్లను ఎట్ల చేయాలని తలలు పట్టుకుంటున్నారు .

చాలీచాలని నిధులతో చెరువు పండుగ సాగేది ఎట్లా..

వేసవికాలంలో ఎండలు భగ్గుమన్న విధంగానే మార్కెట్లో ఏ వస్తువు కోణాలన్నా కొనలేని, తినలేని పరిస్థితుల్లో చాలీచాలని నిధులు ఇచ్చి చెరువు పండుగలు ఘనంగా చేయమంటే చేసేది ఎట్లా..? అనే చర్చ గ్రామాలలో మొదలైంది. మండలంలో ఓ గ్రామంలో 1500 మంది జనాభా ఉంటే ఒక్క మనిషికి 21 రూపాయి చొప్పున నిధులు కేటాయిస్తే ఆ గ్రామానికి 31 వేయి 500 వందలు వస్తే చెరువు పండుగకు అయ్యే ఖర్చు మాత్రం లక్షకుపైన వస్తుందని సర్పంచులు, కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెరువు పండుగలో గ్రామంలోని ప్రజలకు చికెన్‌తో భోజనం, మీటింగ్‌కు అవసరమైన టెంటు, బతుకమ్మ, బోనాల ఏర్పాటుతో పాటు సౌండ్ సిస్టం, లైట్లకు రేట్లు విపరీతంగా ఉండడంతో ఏర్పాట్లను ఎలా చేయాలో అర్థం కాని పరిస్థితిలో ఎలాగైనా కొనసాగించాలని అధికారుల ఆదేశాలకు తప్పని పరిస్థితుల్లో సర్పంచులు, కార్యదర్శులు అదనపు భారాలతో చెరువు పండుగ ఏర్పాట్లు చేస్తున్నారు. లక్షకుపైన ఖర్చు అవుతుంటే 30వేలు ఇచ్చి ఘనంగా చెరువు పండగ చేయాలంటే చేసేది ఎట్లా అని సర్పంచులు, కార్యదర్శులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి చెరువు పండుగ ఏర్పాటు ఖర్చులను పెంచి అందించాలని మండలంలోని గ్రామ సర్పంచులు, కార్యదర్శులు డిమాండ్ చేస్తున్నారు.

ఇచ్చినది అడ్వాన్సులు మాత్రమే

విజయభాస్కర్ (మునుగోడు ఎంపీడీవో)

చెరువు పండగల ఖర్చులకు మునుగోడు మండలానికి 9 లక్షల 72 వేల రూపాయలు నిధులు విడుదల చేయడంతో మండలంలోని 23 గ్రామాలలో చెరువుల వద్ద చెరువుల పండుగను చేసేందుకు ప్రతి గ్రామానికి వచ్చిన నిధులలో జనాభా దామషా ప్రకారం ప్రతి మనిషికి 21 రూపాయి చొప్పున ప్రతి గ్రామానికి నిధులను కేటాయించాం. ఇది కేవలం అడ్వాన్స్ అని ఉన్నతాధికారులు తెలిపారు. అయినా పూర్తి ఖర్చుకు గ్రామపంచాయతీ నుండి బిల్లు పెట్టుకోవచ్చు.

ప్రాణ సంకటంగా మారిన డ్రెయినేజీలు

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నందికొండలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. ప్రధానంగా నందికొండ మున్సిపాలిటీ వార్డులలో ఈ మధ్య చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణంలో భాగంగా డ్రెయినేజీ కాలువలను సక్రమంగా పట్టించుకోకపోవడం, రోడ్ల మధ్యలో డ్రెయినేజీని వదిలి వేయడంతో గుంతల పైకప్పు లేక వాహనదారులకు, పాదచారులకు, మరి చిన్న పిల్లలకు ప్రాణ సంకటంగా మారింది. మురికి గుంతలపై కప్పు లేకపోవడంతో చిన్న పిల్లలు అందులో పడి గాయలపాలవుతున్నారని, రాత్రి వేళల్లో డ్రైనేజి కనపడక పోవడంతో పాదచారులు సైతం గాయాలపాలయ్యే అవకాశం లేకపోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రెయినేజీపై కప్పు లేక అందులో చెత్తా చెదారంతో కాలువలు పేరుకుపోయి మురికి కాలువలు పనికి రాకుండా పోయాయని, డ్రైనేజీ గుంతపై మూతలు లేకపోవడంతో రోజు ప్రమాదాలకు గురవుతున్నామని డ్రైనేజి గుంతలు రాత్రి వేళల్లో కనపడేందుకు చెట్ల కొమ్మలను, ఎండు కట్టెలను గుంతలలో నిటారుగా నిలపెడుతున్నామని స్థానికులు తెలిపారు. డ్రెయినేజీ వ్యవస్థ సరిగ్గా లేక తమతమ వార్డులో తమ స్వంత నిధులతో సెప్టిక్ ట్యాంక్‌ను ఏర్పాటు చేసుకున్నామని, అవి కూడా నిండి దుర్వాసనను వేదజల్లుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్ల మధ్యలో ఖాళీగా ఉన్న మురికి గుంతలను మరమ్మత్తులు చేపట్టి మూతలు, మురికి కాలువలను ఏర్పాటు చేయాలని నందికొండ ప్రజలు వేడుకుంటున్నారు.

వెంటనే మరమ్మత్తులు చేపట్టాలి

చిట్టి రాజన్ (స్థానికుడు)



నందికొండలో ఈ మధ్య చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణంలో భాగంగా డ్రైయినేజిని పట్టించుకోకుండా వదిలి వేయడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. డ్రైనేజి గుంతలపై కప్పు పగిలి పోవడంతో చిన్నారులు ఆడుకుంటూ అందులో పడే ప్రమాదం ఉంది. డ్రైనేజి గుంతలు రాత్రి వేళల్లో కనపడటక వాహనదారులు ఇబ్బందులకు గురౌతున్నారు. వెంటనే అధికారులు స్పందించి మర్మత్తులు చేపట్టాలి.

కల్లుగీత కార్పొరేషన్ ద్వారా రూ.25 వేల ఆర్థిక సాయం

నవతెలంగాణ-చింతపల్లి



చింతపల్లి మండలం మదనాపురం గ్రామానికి చెందిన కల్లు గీత వృత్తి చేస్తూ ప్రమాదవశాత్తు జారిపడి చనిపోయిన ముద్దం వెంకటయ్య కుటుంబానికి బుధవారం ఆర్థిక సాయంగా దహన సంస్కారాల నిమిత్తం రూ. 25వేలు టాడి కార్పొరేషన్ నుండి వెంకటయ్య భార్య ముద్దం పోచమ్మకు కల్లు గీత కార్పోరేషన్ చైర్మెన్ పల్లె రవికుమార్‌గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా పల్లె రవికుమార్‌గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. గౌడుల అభ్యున్నతికోసం మద్యం దుకాణాల కేటాయింపుల్లో 15 శాతం రిజర్వేషన్లు ఇవ్వడమైందని ఆయన పేర్కొన్నారు. ప్రమాదానికి గురై మృతి చెందిన గీత కార్మికులను ఆదుకునేందుకు గీతన్న భీమా ద్వారా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందివ్వడానికి ప్రభుత్వం కార్యాచరణ సిద్దం చేస్తుందని తెలిపారు. ఈ కార్యకమంలో బీఆర్ఎస్ నాయకులు పులి రాజుగౌడ్, మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నిరంజన్‌గౌడ్, సర్పంచులు అక్రమ యాదవ్, కల్లుగీత కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయపల్లి సుధాకర్‌గౌడ్, ముద్దం రవీందర్‌గౌడ్, జంగయ్యగౌడ్, కేశగోని రవిందర్‌గౌడ్, అమర్‌నాథ్ గౌడ్, ఎంపీటీసీ కుంభం శ్వేతా శ్రీశైలంగౌడ్, దళిత బంధు జిల్లా కమిటీ సభ్యుడు మాస భాస్కర్, సుమన్‌నాయక్, మాజీ సర్పంచ్ చెరుకు లింగంగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ-చందంపేట

నేరేడుగొమ్ము మండలంలోని పందిరిగుట్ట తండాలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వెంకటేశ్వరస్వామి, గురునానక్ దేవాలయాలకు భూమిపూజ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిధిగా ఆదివాసీ జాతీయ కో ఆర్డినేటర్ నేనావత్ కిషన్ నాయక్ హాజరై భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా తండా వాసులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కిషన్‌నాయక్ మాట్లాడారు. అనంతరం తండా పెద్దలకు ఆలయం నిర్మాణం కోసం 2 లక్షల రూపాయలు విరాళం తండా పెద్దలకు అందజేశారు. అదే విదంగా తండా పెద్దలు మాట్లాడుతూ మేము కిషన్ నాయక్ అడుగుజాడల్లో పని చేస్తామని, ఆయనకు అండగా ఉంటామన్నారు.

పిడుగు పడి ఆవు, దూడ మృతి

దేవరకొండ : పిడుగు పడి ఆవు, దూడ మృతి చెందిన సంఘటన బుధవారం దేవరకొండ మండలం బధ్యానాయక్ తండాలో జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం..బధ్యా నాయక్ తండకు చెందిన నేనావత్ జగన్ తన వ్యవసాయ పొలంలో ఆవును, దూడను చెట్టు కట్టేశాడు. సాయంత్రం ఉరుములు, మెరుపులతో పిడుగు పడడంతో ఆవు, దూడ అక్కడికక్కడే మృతి చెందాయి. పిడుగు పడి మృతి చెందిన ఆవు, దూడ రూ .60 వేల వరకు ఉంటుందని ఆవేదన వ్యక్తం చేస్తూ వాపోయాడు. తనను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

కాంగ్రెస్ నాయకుడు లక్ష్మణ్‌కు పరామర్శ

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు చెవుగొని లక్ష్మణ్ పక్షవాతంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. బుధవారం టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ లక్ష్మణ్ ను పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నాయకులు గాజుల శ్రీనివాస్, ఎండీ.యూసుఫ్, చెనగోని రాజశేఖర్‌గౌడ్, మాచర్ల శేఖర్, చెరుపల్లి సైదులు, ధనమ్మ నల్గొండ మహేష్, నల్గొండ సాయి, వంటెపాక సతీష్ పాల్గొన్నారు.

పూర్తయిన విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

విద్యాసంవత్సరం 2023-24 కు సంబంధించి బెస్ట్ అవైలబుల్ పథకంలో గల 90 సీట్లకు లాటరీ పద్ధతి ద్వారా విద్యార్థుల ఎంపిక కార్యక్రమం గిరిజన అభివృద్ధి అధికారి ఎస్.పి.రాజ్ కుమార్ అధ్యక్షతన స్థానిక ప్రభుత్వ గిరిజన బాలుర వసతి గృహం నల్లగొండలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిటిడబ్ల్యుఓ. రాజ్ కుమార్ మాట్లాడుతూ డ్రా పద్ధతి ద్వారా విద్యార్థులను ఎంపిక పూర్తయిందని.. మరిన్ని వివరాలకు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం లేదా 9515 18 1080 ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస నాయక్, ఏసీఎంఓ (పియంఆర్సి) డి.వెంకటేశ్వర నాయక్, డీఈవో కార్యాలయ సూపరింటెండెంట్ మోహన్‌రావు, ఇన్చార్జి ఏటీడీఓ కే.రమేష్ కుమార్, స్పోర్ట్స్ ఆఫీసర్ ఎస్. మహేష్, ఇన్చార్జి ఏవో ఎండి. అతీక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి ప్రాజెక్టులపై కపట తల్లి ప్రేమ

నవతెలంగాణ-నకిరేకల్



సాగునీటి ప్రాజెక్టులపై సవతి తల్లి ప్రేమ కనపరుస్తూ సాగునీటి దినోత్సవం నిర్వహించుకోవడానికి బిఆర్ఎస్ ప్రభుత్వానికి అర్హత లేదని టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ విమర్శించారు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో 80 శాతం పూర్తిచేసిన బ్రాహ్మణ వెల్లల ప్రాజెక్టుకు 9 సంవత్సరాలలో భూసేకరణ చేయలేదని పేర్కొన్నారు. మూసి ప్రాజెక్టు నిర్మించి 50 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ అభివృద్ధికి నోచుకోలేదన్నారు. మూసి కాలువలను ఆధునికరించకపోవడంతో 30శాతం కూడా భూములకు సాగునీరందడం లేదన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ యూత్ కప్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్

నవతెలంగాణ - భువనగిరి

రాహుల్ గాంధీ యూత్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంటు ఈ నెల 9 తేదీన స్థానిక శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళాశాల మైదానంలో నిర్వహిస్తున్నట్లు టోర్నమెంట్ కన్వీనర్ చల్లగురుగుల రఘుబాబు, ఆర్గనైజర్ సురుపంగా చందు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు పూర్తి వివరాల కోసం 8106384419,9848744204 నెంబర్లకు సంప్రదించగలరని వారు కోరారు.

ఉచిత కుట్టు మిషన్ కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ- భువనగిరి రూరల్

భువనగిరి మండల పరిధిలోని సిరివేణికుంట గ్రామంలో బుధవారం శ్రేయోభిలాషి శివ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు మిషన్, బ్యూటీషియన్ ట్రైనింగ్ సెంటర్ ను భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, గ్రామ సర్పంచ్ పడాల అనిత వెంకటేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతు గ్రామ యువతులు మహిళలు ఈ సువర్ణఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ చెన్న అమృత పద్మారెడ్డి, వార్డు సభ్యులు ఆకుల కిషన్, నాగు లక్ష్మి బాయ్ కిష్టయ్య కోఆప్షన్ సభ్యులు ఆకుల రంగయ్య , గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

ఊరురా చెరువుల పండుగను విజయవంతం చేయండి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

8 వ తేదీన నిర్వహించే ఊరూర చెరువుల పండుగ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధుల సహకారంతో ప్రజలందరినీ భాగస్వామ్యం చేయాలని, కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. బుధవారం నాడు కాన్ఫరెన్స్ హాలులో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, మండల స్పెషల్ ఆఫీసర్లు, నీటి పారుదల శాఖ ఇంజనీర్లు, తహసిల్దారులతో ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమ ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో అంగన్వాడి, స్వయం సహాయక మహిళ సంఘాల సభ్యులు, గ్రామపంచాయితీ సిబ్బంది సహకారంతో గ్రామాలలో ప్రతి ఒక్కరు పాల్గొనేలా క్షేత్రస్థాయిలో ఏర్పాటు చేయాలని, గ్రామాలలో అందరికీ తెలిసే విధంగా టామ్ టామ్ నిర్వహించాలని తెలిపారు. ఉదయం 11.00 గంటలకు పూజా కార్యక్రమాలలో స్పెషల్ ఆఫీసర్లు, సంబంధిత అధికారులు తప్పకుండా పాల్గొనాలని సూచించారు. సాయంత్రం 4.00 గంటలకు చెరువుల వద్దకు ప్రజలందరూ కలిసి ర్యాలీ లాగా వెళ్లేలా కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. చెరువుల వద్ద భద్రత ఏర్పాట్లు చేయాలని, ఈతగాళ్లను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. రాత్రి 8.00 లోగా భోజన కార్యక్రమాలతో సహా పూర్తి చేసుకుని కార్యక్రమాన్ని ముగించాలని సూచించారు.

కాళేశ్వరం, గోదావరి జలాలతో తుంగతుర్తి నియోజకవర్గం సస్యశ్యామలం

- ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

నవతెలంగాణ -అర్వపల్లి



కాళేశ్వరం గోదావరి జలాలతో తుంగతుర్తి నియోజకవర్గ పూర్తిగా సస్యశ్యామలమైందని ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. రెండు లక్షల టన్నుల పంట పండేది నేడు 10 లక్షల టన్నుల పంట దిగుబడి వచ్చిందన్నారు కాళేశ్వరం జలాలతో రెండు పంటలకు నీళ్ల అందించిన ఘనత సీఎం కేసీఆర్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సాగునీటి దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కాళేశ్వర గోదావరి జలానికి లక్ష జన హారతి కార్యక్రమంలో భాగంగా అపర భగీరథుడు కెసిఆర్ కృతజ్ఞతలతో కాళేశ్వర గోదావరి జల ఫలాలు అందుకున్న తుంగతుర్తి నియోజకవర్గ రైతుల ఆధ్వర్యంలో 71 డీబీఎం ద్వారా తిమ్మాపురం వరకు తెలంగాణ గంగా కాళేశ్వర గోదావరి ప్రవహిస్తున్న జలాలకు లక్ష హారతుల పలికారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు, పీడీ కిరణ్ కుమార్, ఎంపీపీ మంద రేణుక లక్ష్మీ నరసయ్య యాదవ్, య జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్, మండలాలలోని వివిధ గ్రామాల చెందిన సర్పంచులు, మార్కెట్ చైర్మన్ లు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, పీఏసీఎస్ చైర్మెన్లు,రైతు బంధు సమితి సభ్యులు, మండల్ల అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, అధికారులు, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

11న తెలంగాణ సాహిత్య దినోత్సవం

- కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ- భువనగిరి రూరల్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈ నెల 11 న "తెలంగాణ సాహిత్య దినోత్సవం" వేడుకలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేడుకలలో భాగంగా కవి సమ్మేళనం కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ నెల 11 న జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మధ్యాహ్నం 3:00 గంటలకు కవి సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని, ఈ కవి సమ్మేళనంలో పాల్గొనే కవులు, కవయిత్రులు, సాహితీ వేత్తలు యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన వారై ఉండాలని, తెలుగు,ఉర్దూ కవులు అందరూ కవి సమ్మేళనంలో పాల్గొనవచ్చని తెలిపారు.కవితలు 20 నుంచి 25 పంక్తులకు మించకుండా ఉండాలన్నారు. " తెలంగాణ అస్తిత్వం, తెలంగాణ ప్రగతి " అనే కవితాంశంతో కవితలు ఉండాలన్నారు. కవులు పంపించే కవితలు ఇంతకుముందు దినపత్రికలు, కవితా సంపుటాలలో, అయా సామాజిక మాధ్యమాల్లో ప్రచురించబడి ఉండకూడదన్నారు. కవులు తమ కవితలను ఈ నెల 9 తేదీ సాయంత్రం 5.00 గంటల వరకు వాట్సాప్ నంబర్ 9948049864 (డాక్టర్ పోరెడ్డి రంగయ్య, జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు)కు, కవులు వాళ్ళ పేరు, చిరునామా, మొబైల్ నెంబర్ తో సహా పంపాలని కోరారు. కవులు తమ కవితలను పంపించేటప్పుడు వాట్సప్ లో టైప్ చేసి పంపాలని, లేదా స్పష్టంగా అర్థం అయ్యే విధంగా రాత పూర్వకంగా పంపాలని తెలిపారు. ఒక కవి లేదా కవయిత్రి ఒక కవితను మాత్రమే పంపించాలన్నారు.

ఆర్థిక సహాయం

నవతెలంగాణ- నేరేడుచర్ల

మండలంలోని మేడారం గ్రామంలో పంచాయతీ సిబ్బంది భాగ్యలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆమె కుటుంబానికి రూ. 16వేల ఆర్థిక సహాయం బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కట్టా కృష్ణారావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బంది భాగ్యలక్ష్మి తండ్రి ముత్తయ్య తన జీవితాంతం కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ఆయన చేసిన సేవ మర్చిపోలేం అని భాగ్యలక్ష్మి కూడా పార్టీ నాయకురాలిగా వివిధ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనేవారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా రామారావు,మాజీ నీటి సంఘం చైర్మన్ పారేపల్లి సత్యనారాయణ,మత్స్యశాఖ చైర్మన్ మామిడి వెంకటేశ్వర్లు,మండల నాయకులు పల్ల అజయ్య,సోము వెంకటయ్య,మాల ముక్కంటి,నల్లమల రాకేష్,కార్యకర్తలు కట్టా రాజు,ఊడుగుడ్డ గురవయ్య,బోడయ్య,బాలకృష్ణ, కర్లం కొండయ్య,శివయ్య,పల్ల వెంకన్న,మీసాల రాములు, అంజి, రత్న సురేష్, రమేష్, సురేష్, మొండి కత్తి, నాసయ్య, సతీష్,సాయి, చిన్న వెంకటేశ్వర్లు, వేణు తదితరులు పాల్గొన్నారు.

ముశిపట్లలో వైభవంగా విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవాలు

నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరు మండలం ముశిపట్ల గ్రామంలోని శ్రీ బుగ్గరామలింగేశ్వరస్వామి గుట్టపైన వివిధ దేవతా మూర్తుల విగ్రహాల ప్రతిష్టాపనోత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా జరుగుతున్నాయి. గుట్టపైన గణపతి, సుబ్రమణ్యస్వామి, అయ్యప్పస్వామి, ఆంజనేయస్వామి, నవగ్రహాలు, ధ్వజ స్తంభం, ముత్యాలమ్మ విగ్రహాలప్రతిష్ట సందర్భంగా రెండో రోజు బుధవారం ఆవాహిత దేవతా పూజలు, హోమాలు, ధాన్యాదివాసం, ఫలాదివాసం, పుష్పాదివాసం, శయాదివాసం పూజ కార్యక్రమాలను పురోహితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. గ్రామస్తులు పెద్దఎత్తున పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గురువారం ఉదయం 8గంటలకు విగ్రహాల ప్రతిష్ట నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పైళ్ల విజయనర్సిరెడ్డి, వైస్ ఎంపీపీ బుశిపాక లక్ష్మీ మారయ్య ఉపసర్పంచ్ కేమిడి మల్లేష్, కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు సుదగాని పాండు, తండ సత్తయ్య, కేమిడి సైదులు, వీరేశం, శేఖర్, చెన్నారెడ్డి, ఆరాని శేఖర్, గనగాని నర్సింహ, బాలరాజు, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



9న సంక్షేమ దినోత్సవం విజయవంతంగా నిర్వహించాలి

- బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్

నవ తెలంగాణ- భువనగిరి రూరల్

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది అవతరణ ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 9న నిర్వహించనున్న సంక్షేమ దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం కులవృత్తులలో ఉన్నవారికి ఆర్థిక సహాయం అందించి వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం బ్యాంకు లింకేజీ లేకుండా లక్ష రూపాయల గ్రాంటును అందించే కార్యక్రమానికి సంబంధించి మంత్రి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో కలిసి అవసరమైన ఆదేశాలు జారీ చేశారు. ఆ రోజు కనీసం 50 యూనిట్లు గ్రౌండ్ చేయాలని కలెక్టర్లకు తెలిపారు. మంచిర్యాలలో ముఖ్యమంత్రి స్వయంగా వారి చేతుల మీదుగా చెక్కులను అందించి, కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలియజేశారు. కులవృత్తులలో కొనసాగుతున్న వారిని అభివృద్ధి చేసేందుకు, వారికి ఆర్థిక సహాయాన్ని అందించడానికి ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించిందని పునరుద్ఘాటించారు. పథకం దుర్వినియోగానికి ఆస్కారం లేకుండా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఇది నిరంతర కార్యక్రమం అని, లబ్ధిదారులను గుర్తించి ప్రతినెలా 15వ తేదీన లబ్ధిదారులకు సంబంధిత ఎమ్మెల్యేలచే చెక్కులు పంపిణీ చేస్తామని మంత్రి తెలిపారు. అయితే ఈ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో మాత్రమే స్వీకరిస్తామని ఆయన స్పష్టం చేశారు. రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించాలని కలెక్టర్లను మంత్రి కోరారు. సంగారెడ్డి నుంచి వీసీకి హాజరైన ఆర్థికశాఖ మంత్రి టీ హరీశ్‌రావు మాట్లాడుతూ నిరుపేద చేతివృత్తిదారులను గుర్తించి వారికి ఆర్థిక చేయూతనిచ్చేలా కలెక్టర్లు అత్యంత శ్రద్ధ వహించాలని కోరారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో స్థానిక ప్రజాప్రతినిధులు కూడా భాగస్వాములు కావాలని కోరారు. ఆరోగ్య దినోత్సవ సమీక్ష గురించిఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలు నిర్వహిస్తున్న ఆర్థిక మంత్రి టి హరీశ్‌రావు ఆరోగ్య దినోత్సవ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ నెల 14వ తేదీన ప్రతి నియోజకవర్గంలో 15 మంది గర్భిణులను గుర్తించి కేసీఆర్ పౌష్టికాహార కిట్లను పంపిణీ చేయాలని తెలిపారు. ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లకు చీరలు, బీపీ తనిఖీ పరికరాల పంపిణీకి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లకు సూచించారు. ఐదు కేటగిరీల కింద మెరిటోరియస్ సర్టిఫికెట్లను ఆరోజు వైద్య నిపుణులకు పంపిణీ చేస్తారు. అవార్డు గ్రహీతల గుర్తింపును కలెక్టర్లు పూర్తి చేయాలి. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజాప్రతినిధులతో పాటు వైద్య నర్సింగ్ కళాశాలల విద్యార్థులు పాల్గొనాలన్నారు. డయాలసిస్, కంటి వెలుగు తదితర వ్యాధులతో చికిత్స పొందిన రోగులు తమ అనుభవాలను కార్యక్రమంలో పంచుకునేందుకు అనుమతించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ డి శ్రీనివాస్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.